మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 96 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnag. Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yad.



## మళ్లీ సీఎంగా హేమంత్ సోరెన్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్



రాంచీ (ప్రజా మంటలు): జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన

మిగతా 2లో..

# తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

## విభజన సమస్యలు పరిష్కరించండి



- హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి
- తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండ
- రక్షణ శాఖ భూముల 2,450 ఎకరాలు కేటాయించండి
- విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి
- మా బొగ్గు గనులు మాకే ఇవ్వండి
- బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించండి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి

ఢిల్లీ (ప్రజా మంటలు): సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ (ఎస్‌సీసీఎల్)లో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు.

మిగతా 2లో..

# అధిష్టానందే తుది నిర్ణయం

- మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై సీఎం రేవంత్ రెడ్డి
- టార్చిలైట్ వేసి వెతికినా బీఆర్ఎస్ కనిపించదు
- కేసీఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఎద్దేవా



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై అధిష్టానందే తుది నిర్ణయమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోసారికి ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. అధిష్టానం ఇంకా ఏమీ ఖరారు చేయలేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అవుతుందనే దానికి మళ్లీ బ్రేక్ పడింది. కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఈ విషయాలపై చర్చించారు. అయినప్పటికీ ఈ అంశం

మిగతా 2లో..

## హైదరాబాద్‌లో రియల్ బూమ్

- గత ఆరు నెలల్లో ఈ రంగం గణనీయమైన పురోగతి - సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్

హైదరాబాద్ (ప్రజా మంటలు): హైదరాబాద్‌లో గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రంగం అసాధారణ వృద్ధి సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిటీలో అంత ర్జాతీయ, దేశీయ కంపెనీల ఆఫీస్ స్పేస్ లీజింగ్ లోనూ 40శాతం వృద్ధి నమోదైందని ట్వీట్ చేశారు. ప్రభుత్వం నిశ్శబ్దంగా సమర్థవంతంగా పనిచేస్తే..

మిగతా 2లో..

## నిఘా విభాగం పటిష్టత నిధులు కేటాయించండి

- అదనపు ఐపీఎస్ పోస్టుల మంజూరు చేయండి - సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటుచేయాలి
- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి



ఢిల్లీ (ప్రజా మంటలు): రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ

మిగతా 2లో..

## రాజ్యసభకు కేకే రాజీనామా

- చైర్మన్ ధన్‌కడ్‌కు రాజీనామా పత్రం సమర్పణ



న్యూఢిల్లీ (ప్రజా మంటలు): కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు గురువారం రాజీనామా సమర్పించారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా అందజేశారు. గురువారం ఆయన ఛైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామా లేఖను అందచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆయనను రాజ్యసభకు పంపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బుధవారం కేకే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన పార్టీ మారడంతో రాజీనామా చేశారు. కేశవరావును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. 2020 సెప్టెంబర్‌లో

మిగతా 2లో..

## మూసి ప్రక్షాళనపై సిఎం దృష్టి

మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి



నల్లగొండ,జూలై4 (ప్రజా మంటలు): బీఆర్ఎస్ కు గత ఎన్నికల్లో ఏడు స్థానాల్లో డిపాజిట్ రాలేదని మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి అన్నారు. మళ్లీ ఎలా అధికారంలోకి వస్తారు.. పదిహేనేళ్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పాలనపై దృష్టి పెట్టామన్నారు. హైదరాబాదుకు త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుంచి నీరు తీసుకొచ్చే పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. మూసి ప్రక్షాళనపై ముఖ్యమంత్రి దృష్టి సాధించారన్నారు. త్వరలో అది పూర్తి అవుతుందన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ అయిపోతుందని చెప్పారు. 4 వేల 500 కోట్లతో హైదరాబాద్, విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే సెప్టెంబర్ లో టెండర్లు పిలుస్తున్నామని.. ఉప్పల్, ఘట్కేసర్గ ÷÷-లఓల్గ÷వర్ పాత టెండర్ రద్దుచేసి గడ్కరితో మాట్లాడి కొత్త టెండర్ నెలరోజులు లోపు పిలుస్తాని వెల్లడించారు. యాదగిరిగుట్ట ఆలయానికి భాస్కర్ రావు అనే అధికారిని పెట్టి ఆరు నెలల్లో భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచాము.

### ఏసీబీ వలలో జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ

## అవినీతి తిమింగలాలు



కరీంనగర్ జూలై 04 (ప్రజా మంటలు) : కరీంనగర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ, మేనేజర్ రాగులపాటి వెంకటేశ్వర్ రావును రూ.1 లంచం డిమాండ్ చేసి, బాధితుని నుండితీసుకొంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇందులో క్యాషియర్ సుధగోని కుమారస్వామి, ద్వారా డిమాండ్ చేసిన 15 లక్షలలో /- ఫిర్యాదుదారు ఇందుర్తికి చెందిన కావటి రాజు డిమాండ్ చేశారు. అధికారిక సహాయం అంటే, “2018-19 నుండి 2023-24 వరకు అతను నిర్వహించిన వరి సేకరణ కేంద్రాలకు సంబంధించి అతని పెండింగ్ కమీషన్ మొత్తాన్ని రూ.69,25,152/- క్లియర్ చేయడానికి”. లంచం డిమాండ్ చేశారని ఏసీబీ అధికారులు తెలిపారు. అతని నుండి 1,00,000/- స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరినీ అరెస్ట్ చేసి హైదారాబాద్ తరలించారు.

## ప్రజా నాడి




## మమ్మల్ని మా తెలంగాణకు పంపండి

- మా రాష్ట్రానికి పదేళ్లుగా దూరం పెడతారా!
- ఆంధ్రాలో తెలంగాణ ఉద్యోగుల వేడుకోలు



అమరావతి (ప్రజా మంటలు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. ఏపీకి చెందిన కొందరు ఉద్యోగులు తెలంగాణలో.. తెలంగాణకు చెందిన మరికొందరు ఉద్యోగులు.. ఆంధ్రప్రదేశ్‌లో విధుల్లో కొనసాగుతూనే ఉన్నారు.. అయితే, సొంత ప్రాంతానికి వెళ్లడానికి వాళ్లు ఎప్పటి నుంచో ప్రయత్నాలు సాగిస్తూనే ఉన్నారు. ఇప్పుడు మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.. తమను ఆంధ్రప్రదేశ్ నుంచి రిలీవ్ చేయాలని తెలంగాణ ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.. ప్రస్తుతం ఏపీలో 712 మంది స్థానికత ఉన్న ఉద్యోగులు పని చేస్తున్నట్టు వెల్లడించారు.. సచివాలయం, వివిధ హెచ్‌వోడీల కార్యాలయాలు, 9, 10వ షెడ్యూల్ సంస్థల్లో పని చేస్తున్న 224 మంది రాష్ట్ర కేడర్ ఉద్యోగులను కూడా రిలీవ్ చేయాలని ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు కోరుతున్నారు. సీనియార్టీ కోల్పోయినా ఫర్వాలేదని.. తమను తమ రాష్ట్రానికి పంపాలని ప్రాధేయ పడుతున్నారు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగి పదేళ్లైనా స్థానికత ఆధారంగా తమను స్వరాష్ట్రానికి పంపకపోవడంపై తెలంగాణ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ విజ్ఞప్తులను పరిష్కరించాలని.. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి లను అభ్యర్థిస్తున్నారు. ఏపీలోని తెలంగాణ ఉద్యోగులు. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీలో తమ అంశంపై చర్చించాలని కోరుతున్నారు.

## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

సుప్రీంలో పిటిషన్ వేసిన 56మంది ర్యాంకర్లు

8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ జూలై 04 (ప్రజా మంటలు) : నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్ధార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం,

మొదటి పేజీ తరువాయి

## నిఘా విభాగం పటిష్టత నిధులు కేటాయించండి

నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోం శాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్ మరియు సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజ&జప్తి చేశారు. × తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్ఆర్ఈ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలని కోరారు. సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. × తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచి వేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఛత్తీస్ గఢ్ సరిహద్దుల్లోని కర్రె గుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సీపీఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబ్యల విస్తరణకు ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మావోయిస్టు ప్రత్యేక దళం కదలికల నియంత్రణతో పాటు నిర్మూలనకు జేటీఎఫ్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని,ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కోరారు. మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎస్పీవోల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులను మాత్రమే చేర్చుకోవాలనే నిబంధన సమాచారం చేరవేతకు ఇబ్బందిగా ఉందన్నారు. 1065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులు అందుబాటులో లేరని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. × పునర్విభజన చట్టం...దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వకంగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా ప్రస్తావించని ఆస్తులు,సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, అందులో తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

## మళ్లీ సీఎంగా హేమంత్ సోరెన్‌ప్రమాణం

కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు.భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత జులై 7వ తేదీన ఆయన సీఎంగా ప్రమాణం చేయొచ్చని వార్తలు వచ్చాయి కానీ, నాటకీయ పరిణామాల మధ్య ఆయన జులై 4నే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జార్ఖండ్ ముక్తి మోర్చా పితామహుడైన హేమంతో సోరెన్ తండ్రి, మాజీ సీఎం శిబు సోరెన్ హాజరయ్యారు.

## హైదరాబాద్‌లో రియల్ బూమ్

లాంటి మంచి ఫలితాలు వస్తాయన్నారు. తాము కొన్నేళ్లలో హైదరాబాద్‌ను పునర్నిర్మాణం చేసి..ప్రతి ఒక్కరికీ అవకాశాలు సృష్టిస్తామన్నారు. ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో సుమారు 50 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను డెవలపర్లు లీజుకు ఇచ్చారని కుష్?మన్? అండ్ వేక్‌ఫీల్డ్ రిపోర్ట్ తెలిపింది. దీని ప్రకారం... కిందటేడాది మొదటి ఆరు నెలల్లో గ్రాస్ లీజింగ్ వాల్యూమ్ (జీఎల్‌వీ) 36 లక్షల చదరపు అడుగులు ఉంది. ఇది 40 శాతం గ్రోత్‌కు సమానం. మిడ్ సైజ్ ఆఫీస్‌లకు గిరాకీ బాగుంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకిచ్చిన ఆఫీసుల్లో మిడ్ సైజ్ ఆఫీసుల వాటా 48 శాతంగా ఉంది. కిందటేడాది మొదటి ఆరు నెలల్లో ఈ నెంబర్ 26 శాతంగా రికార్డయ్యింది. ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా లీజుకు తీసుకున్న కంపెనీల్లో ఐటీ-, బీపీఎం కంపెనీలు ముందున్నాయి. ఆ తర్వాత ఫైనాన్షియల్ కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. కంపెనీలు ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకు తీసుకున్న ఆఫీసుల్లో 80 శాతం మాదాపూర్ ఏరియాలో ఉన్నాయి. హైటెక్ సిటీలో తక్కువ ఆఫీసులు అందుబాటులో ఉండడంతో రానున్న రెండుమూడేళ్లలో గచ్చిబౌలి ఏరియాలో డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్?జూన్ మధ్య సిటీలో 27 లక్షల చదరపు అడుగుల కొత్త ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది.

## అధిష్టానందే తుది నిర్ణయం

ఇంకా సస్పెన్స్ గానే ఉంది. ఈ క్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డిమాట్లాడుతూ.. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకం పై ఏఐసీసీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బాల్ ఏఐసీసీ కోర్టులో ఉంది.. ఎందుకు ఆలస్యం అవుతుందనేది ఏఐసీసీ అధిష్టానం చెప్పాలన్నారు. కేబినెట్ విస్తరణ, నూతన పీసీసీ నియామకం జరగాలని ఏఐసీసీ అధ్యక్షున్ని కోరాం.. ఏఐసీసీ హైకమాండ్ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. అమిత్ షాకు ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం పై చర్చించుకుంటున్నామని చెప్పాం.. కేంద్రం సహకరించాలని చెప్పామన్నారు. రాముడి గుడితో పాటూ.. దేవుడి మాన్యాలు.. ఇలా ఎన్నో అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య పరిష్కారం జరిగేటివి జరుగుతాయి.. లేదంటే కేంద్రం ఎలాగు ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల సిఎంల మధ్య జరిగే అంవాలపై ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. కలసి చర్చించుకోవడం వల్ల మంచి జరిగితే మంచిదేనని అన్నారు. మరోవైపు.. బీఆర్ఎస్, బీజేపీపై సీఎం విమర్శలు గుప్పించారు. సింగిల్ సీటు పార్లమెంట్ లో లేదు.. బీఆర్ఎస్ ను టార్చ్ లైట్ వేసుకొని కేసీఆర్ వెతుక్కోవాలని విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ప్రజలు విసుగు చెంది ఇండియా కూటమికి ఎక్కువ సీట్లు కట్టబెట్టారని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లేదని..టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారిన తర్వాత తెలంగాణలో తెరాస లేదు భారత్ లో బిఆర్ఎస్ అనేది లేదని సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు. బీఆర్ఎస్ ఎక్కడుందో కేసిఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ అనేది ఇప్పుడు గతించిన చరిత్ర అని స్పష్టం చేశారు. టార్చ్ లైట్ వేసుకుని బీఆర్ఎస్ కోసం వెదుక్కుంటూ జనం వస్తారన్న కేసీఆర్ ' కొద్ది రోజుల్లోనే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని ' కేసీఆర్ గురువారం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్‌లో కొంత మంది నేతలతో ఈ వ్యాఖ్యలు చేశారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయ గాథలు లేవని, తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఎటువంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే యాబై ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని నే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని జోస్యం చెప్పారు. ప్రజలే టార్చ్ లైట్ పెట్టుకుని బీఆర్ఎస్ కోసం దేవులాడుకుంటూ వస్తారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనే రేవంత్ స్పందించారు. కేసిఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు. అసలు బీఆర్ఎస్ లేదన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. ఆ తర్వాత ఫోకసంతా అభివృద్ధిపైనే ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## రాజ్యసభకు కేకే రాజీనామా

కేకే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గత ఏప్రిల్‌లో పార్టీ మారిన విషయం తెలిసిందే. జాతీయ అధ్యక్షుడి సమక్షంలో పార్టీ చేరి.. తాజాగా రాజ్యసభకు రాజీనామా చేశారు.

## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి

2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు.

**కోచ్ ఫ్యాక్టరీ.. ఐఐఎం..**

ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. తెలంగాణలో కొత్తగా ఏర్పడిన అన్ని జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రానికి 24 నవోదయ విద్యాలయాలు మంజూరు చేయాలని కోరారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. × ఇండియా సెమికండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్స్‌ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనపర్చుతున్నట్లు మోదీకి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆయా కంపెనీల ప్రతిపాదనలు ప్రస్తుతం ఇండియా సెమీకండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నందున, ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

**తెలంగాణకు ఇళ్లు కేటాయించండి...**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ (ఖఓంజ) తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో 3 కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల విధివిధానాలను రూపొందించేందుకు సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంసిద్ధంగా ఉంది.

**బీఆర్‌జీఎఫ్ నిధులు రూ.1800 కోట్లు ఇవ్వండి..**

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి (ఃఖీఉఈ) కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకు అయిదేళ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్కో ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేశారని, 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి బీఆర్‌జీఎఫ్ కింద తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

**రక్షణ శాఖ భూముల బదిలీ చేయండి**

రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్- నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఆ కారిడార్లతో పాటు హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్ కి లీజుకు ఇచ్చిన 2,462 ఎకరాల భూములను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు.

బయ్యారంలో ఉక్కు కర్మాగారం

రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయని, వెంటనే ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం వేగవంతం చేయాలి.. భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చును ఇవ్వడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్ మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

జాతీయ రహదారులుగా...

తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల-ఎద్దపల్లి-కాటారం, దిండి-దేవరకొండ- మల్లెపల్లి-నల్గొండ, భువనగిరి- చిట్యాల, చౌటుప్పల్ అమన్‌గల్-షాద్ నగర్-సంగారెడ్డి, మరికల్- నారాయణపేట రామసముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల మంత్రాలయం, మన్నెగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల- కామారెడ్డి-ఎల్లారెడ్డి- పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు-గద్వాల-రాయచూరు, కొత్తపల్లి- హుస్నాబాద్- జనగాం- హైదరాబాద్, సారపాక- ఏటూరునాగారం, దుద్దెడ- కొమురవెల్లి-యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్ రోడ్డు, జగ్గయ్యపేట- వైరా-కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్ గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

# పదవి పూర్తయినా ప్రజా క్షేత్రంలో ప్రజలకు అండగా నిలవాలి

## ఎంపీటీసీల వీడ్కోలు సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

భీమదేవరపల్లి జులై 04 (ప్రజామంటలు):

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక సభ్యుల (ఎంపీటీసీల) ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఎంపిపి జక్కుల అనితా రమేష్ యాదవ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, జడ్పీటిసి వంగ రవీందర్ తో పాటు మండల ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజల వైపు ఉండాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మండల ప్రజా పరిషత్ సభ్యుల బాధ్యతలను 5 సంవత్సరాల కాలపరిమితి పూర్తి చేసుకున్న వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలవడానికి పార్టీల పరంగా ఎన్నికలు జరుగుతాయని, గెలిచిన తరువాత పార్టీలకతీతంగా నడుచుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలనారు. పదవి పూర్తయినప్పటికిని ప్రజల పక్షాన పోరాటం చేయాలని, అప్పుడే ప్రజలు గుర్తిస్తారని అన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసిలు లేకపోయినా, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వైఎస్ఆర్ పాదయాత్ర చేపట్టిన సందర్భంలో ఇది మెట్ట భూమి, నా గుండె వరద కాలువ అని కొట్టుకుంటుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష అయిన గౌరవెల్లి ప్రాజెక్ట్ పై అనేక సమీక్షలు జరుపుతున్నా అని అన్నారు. హుస్నాబాద్ లో జాబ్ మేళాకి 8000 మంది వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్యా ,వైద్యంపై ప్రాధాన్యత కల్పిస్తున్నాదని ఉన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పిటిసి వంగ రవీందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ అదనపు అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ వెంకటేష్ తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్ , కాజీపేట ఏసీపీ తిరుమల్,, సిఐ ప్రవీణ్ కుమార్, డి ఈ గా ప్రమోషన్ పొంది బదిలీ అయినా ఏఈ సంతోష్ కుమార్,పలువురు ఉన్నతాధికారులు, మాజీ సర్పంచులు,, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ ఎంపీటీసీ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

భీమదేవరపల్లి జులై 04 (ప్రజామంటలు):

కొత్తకొండ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ కు గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీటీసీ గత ఐదు సంవత్సరాల కాలం గురువారంతో ముగియడంతో గ్రామస్తులు ఎంపీటీసీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎంపీటీసీ భార్యాభర్తలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి, మాజీ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, మాజీ ఉప సర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, సిద్ధ సిద్ధమల్ల వెంకటేష్ పూదరి రవీందర్ ,అచూరి సదానందం ,కొంగుండ సమ్మయ్య, బుర్ర సమ్మయ్య ,కొక్కరకొండ రాజు , గుగులోతు లక్ష్మణ్ నాయక్ కోతి రవీందర్ ,బుర్ర రంజిత్, గొల్లపల్లి రాజు, అనంతుల కృష్ణ, తదితరులు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజు గారు తప్పు చేయరా...?

తన రాజ్యంలో ఉండే ప్రజలందరూ ఎలాంటి తప్పు చేయకుండా నిజాయితీగా ఉండాలన్నది సూర్య నందనుడి ఆలోచన అందుకు అతను తన రాజ్యంలో తప్పు చేసిన వారిని ఎవరైనా తన ముందు ప్రవేశపెట్టి, నిరూపించగలిగితే వారికి కఠిన శిక్షలు వేసేవాడు. అప్పుడు మిగతా వారికి తప్పు చేయాలన్న ఆలోచన రాకుండా ఉంటుంది అన్నది రాజుగారి ఆలోచన.

ఒక రోజు ఆస్థానంకు తప్పు చేశాడన్న ఆరోపణతో ఒక వ్యక్తిని తీసుకుని వచ్చారు భటులు. ఇతను చేసిన తప్పేమిటి అని అడిగాడు రాజుగారు అందుకు అక్కడే నిలబడ్డ మరొక వ్యక్తి "మహారాజా అతను నా కొట్టు లోనుంచి ఒక తినుబండారాన్ని దొగిలించాడు. పైకం ఇవ్వమని కోరితే, లేదంటున్నాడు. కనీసం తాను తీసిన ఆ పదార్థం ఎక్కడుందని అడిగితే సమాధానమే లేదు. ధర్మప్రభువులు మీరే నాకు న్యాయం చేయాలి " అన్నాడు అతను.

"దీనికి నువ్వు చెప్పే సమాధానం ఏమిటి ?" అని అడిగాడు మహారాజు."మహారాజా నేను అది తీసాను అనడం వాస్తవం , కానీ నేను తప్పు చేయలేదు" అన్నాడు ఆ వ్యక్తి. "నీకు ఎంత అహంకారం , నన్నే ఎదిరిస్తావా? తీశావని నువ్వే చెబుతూ మళ్ళీ తప్పు చేయలేదంటావా?" అంటూ ఆగ్రహించారు.

"ఇతను తాను చేసిన తప్పు ఒప్పుకునే వరకు ఇక్కడే కొరడా దెబ్బలతో కొట్టండి "అన్నారు రాజు. ఆమాట అన్నదే తడవుగా భటులు కొరడా తీసి కొట్టడానికి పూనుకున్నారు.వెంటనే దూరం నుండి ఒక బాలుని స్వరం వినపడింది.



"రాజా ఎందుకు తమరు ఆయన్ను శిక్షించాలను కుంటున్నారు" అన్నాడు.

"నువ్వు ఎవరో నాకు అనవసరం , నేను నీకోసం కాకపోయినా ప్రజల కోసం ఈ విషయాన్ని మరొక్కసారి చెబుతున్నాను. తప్పు చేస్తే శిక్ష తప్పదు తప్పు చేయకుండా ఉండాలన్నదే మా అభిమతం" అన్నారు రాజు గారు.

" తప్పు చేయకుండా ఈ లోకంలో ఎవరుంటారు?" అన్నాడు ఆ కుర్రవాడు.

ఇంతలో కల్పించుకున్న మంత్రిగారు" చాలామంది ఉన్నారు . అంతెందుకు మన మహారాజు గారు కూడా ఇప్పటివరకు ఏ తప్పు చేయలేదు " అన్నాడు కాసింత గర్జిస్తూ.

" తప్పు చేయలేదా అదెలా సాధ్యం.వారు ఇప్పుడే ఒక పెద్ద తప్పు చేశారు అది మీకు తెలుసా ?" అన్నాడు ఆ కుర్రాడు.అందరిలో ఆశ్చర్యంతో పాటు రాజు గారిని నిందిస్తున్నాడు అన్న భయం కనబడింది వెంటనే రాజుగారు

"నేను ఏమి తప్పు చేశాను ? అది ఇప్పుడు నువ్వు నిరూపించగలిగితే ఇతన్ని నేను శిక్ష నుండి తప్పిస్తాను "అన్నారు.

అందుకు ఆ కుర్రాడు "రాజా నేను ఆ కొట్టులో యజమాని దగ్గర పనిచేస్తున్నాను, మా ఇంట్లో అనారోగ్య కారణాల వల్ల నేను ఇంత చిన్న వయసులో పనికి వెళ్తున్నాను, నేను నీరసంతో పడిపోతుంటే నాకు ఆహారం ఇవ్వడానికి మా యజమాని అంగీకరించలేదు. అందుకు వారు బలవంతంగా ఆహార పదార్థాన్ని తీసి నాకు ఇచ్చారు.అంతేకాదు మా యజమాని తన తప్పు కప్పి పుచ్చుకోవడానికి వారి మీద నేరం మెపుతున్నారు. ఇదంతా తెలియని తమరు ఎవరూ సాక్ష్యం చెప్పకపోవడంతో మీరు అతని మాటలే నమ్మి ఒక నిరపరాదికి శిక్ష వేస్తూ తప్పు చేస్తున్నారు" అన్నాడు.

అందుకు రాజు గారు కాసింత కోపంగా వ్యాపారి వైపు చూసాడు.తప్పుచేసాను క్షమించండి అన్నాడు యజమాని. తాను ఎదుటి వారి వాదన విననందుకు భాద పడ్డాడు రాజు. వెంటనే తాను తప్పుచేశానని ఒప్పుకొని, అతన్ని వదిలివేసి.ఇకపై తప్పు చేసిన వారి వాదనలు పూర్తిగా విన్న తరువాతే తీర్పు చెప్పడం ప్రారంభించారు.

– సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907




# కేంద్రం ఉదార సాయంతోనే ఎపికి వెలుగు

### పొదుపును పాటిస్తూ ఉచిత పథకాలపై కోత
### ఆర్థిక క్రమశిక్షణతో సాగితేనే ఎపికి మనుగడ

అమరావతి,జూలై4 (ప్రజా మంటలు): ఎపిలో ప్రభుత్వం మారినా..ఐదేళ్ల నాటి పాపాలు వెన్నాడుతూనే ఉన్నాయి. ప్రధానంగా అప్పులకుప్పలను తీర్చేదెలా అన్నదే చంద్రబాబు ప్రభుత్వం ముందున్న సవాల్. ఇటీవలి ఎన్నికల ఫలితాలతో ఆంధ్రప్రదేశ్‌లో నవశకం ప్రారంభమైందని మనమంతా సంబరాలు చేసుకుంటున్నా.. కానరని భయం ఒకటి వెన్నాడుతూనే ఉంది. అయితే ఇప్పటికే ప్రభుత్వం సుమారు 12 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో ఉంది. దీనికితోడు ఎన్నికల ముందు గత ప్రభుత్వం సంక్షేమం పేరిట అమలు చేసిన పథకాలు, వాటికి అదనంగా చంద్రబాబు నాయుడు ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలంటే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మరింత భారీ స్థాయిలో అప్పులు చేయాలి. లేదా ఆదాయ మార్గాలను వెతికి పట్టుకోవాలి. ఈ క్రమంలో ఢిల్లీకి వెళ్లిన చంద్రబాబుకు ప్రధాని మోడీ ఏ మేరకు హామీ ఇస్తారన్నది కూడా ముఖ్యమే. అలాగే పోలవరం పూర్తిచేయించడం, అమరావతిని నిర్మించడం అంత సులువైన పనికూడా కాదు. కాకుంటే చంద్రబాబు సమర్థతపైనే ప్రజల్లో నమ్మకం ఉంది. ప్రస్తుత అప్పుల కారణంగా రాబోయే ఐదేళ్లలో ఋణాల భారం తగ్గకపోగా, మరింత పెరిగి 20 లక్షల కోట్లు దాటవచ్చని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ ఋణాల భారాన్ని మోసే ప్రభుత్వం ప్రజలు, పరిశ్రమలు, వ్యాపారవేత్తలపై పన్నులు పెంచక తప్పని పరిస్థితి ఏర్పడిందనే చెప్పాలి. లేకపోతే పారిశ్రామికంగా రాష్ట్రం పురోగమించే అవకాశాలు ఉండవు. ప్రస్తుత ఆర్థిక దుస్థితిని అధిగమించాలంటే ఆదాయాలు పెంచే మార్గాలను అన్వేషించ డంతో పాటు నిధుల దుర్వినియోగాన్ని అరికట్టాలి. వీలైన మేరకు వివిధ స్థాయిల్లో పొదుపు పాటించడం అవసరం. ఇది ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారుల నుంచి ప్రారంభం కావాలి. గత ప్రభుత్వ నేతలు, అధికారులు జరిపిన ఘోర అవినీతి, అక్రమాలను తేటతెల్లం చేస్తూ, ఆ పాలన నుంచి తమ కొత్త ప్రభుత్వానికి అందిన కష్టనష్టాలను శాఖల వారీగా వివరిస్తూ శ్వేతప్రతాలను విడుదల చేస్తూనే.. ఎక్కడెక్కడ ఖర్చులు తగగ్గించుకోవచ్చో చెప్పాలి. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌లా జీతభత్యాలు లేకుండ ఆపనిచేయాలి. కేంద్రంలో పలుకుబడి ఉన్నందున పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు రాబట్టాలి. ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండేల ఆచేసు కోవాలి. అధికారులు, మంత్రులు, శాసనసభ్యులు స్వచ్ఛందంగా తమ సౌకర్యాలను తగ్గించుకోవాలి. మంత్రులు కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను వీలైనంత తగ్గించుకోవాలి. కేంద్రీకృత వాహన వ్యవస్థను జాయింట్ కలెక్టర్ స్థాయి, డివిజన్ స్థాయిలో ఆర్డీవో వంటి అధికారుల నేతృత్వంలోకి తేవాలి. ఉపాధిహామీ కింద పనులు విరివిగా చేపట్టాలి. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టాలి. బియ్యం ధరలను పెంచాలి. సబ్సిడీ బియ్యం వల్ల స్మగ్లర్లు, అవినీతి అధికారులు మాత్రమే కుబేరులయ్యారు. చాలామంది లబ్దిదారులు ఈ బియ్యాన్ని వినియోగించడంలేదు. అలాగే అన్న క్యాంటీన్లలో పదార్థాలు, భోజనం ధరలను ఖర్చులకు అనుగుణంగా హేతుబద్ధీకరించాలి. వీటితో చాలావరకు ఆర్థిక భారం తగ్గుతుంది.అవినీతి నిరోధక శాఖ, రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలను బలోపేతం చేసి, ఇప్పటివరకు అవినీతి నేతలు, అధికారులు, భూకబ్జాదారులు, పన్ను ఎగవేతదారులు దిగమింగిన ప్రజాధనాన్ని, దాచిన ఆస్తులను త్వరగా స్వాధీనం చేసుకునేందుకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలి.అద్దె భవనాలకు చెల్లిస్తున్న కోట్లాది రూపాయలు ఆదా చేసుకోవాలి. ప్రస్తుత నిర్మాణాలన్నీ పూర్తయ్యే వరకు కొత్త ప్రాజెక్టులను చేపట్టకూడదు. పోలవరం ప్రాజెక్టును, దాని అనుబంధ కాల్వల వ్యవస్థను వేగంగా పూర్తి చేయగలిగితే, రైతుల ఆదాయాలు, వారి ద్రవ్య వినియోగశక్తి పెరిగి వివిధ పన్నుల ద్వారా ప్రభుత్వ ఆదాయాలు గణనీయంగా పెరుగుతాయి. పోలవరానికి అదనపు నిధులు, ప్రత్యేక హోదా వంటివి పొందడానికి అవకాశం ఉపయోగించుకోవాలి. ఇలా కేంద్రంలో నిధులు పొందుతూ పొదుపు పాటిస్తూ, ఉచిత పథకాలపై ఆంక్షల విధించుకుంటే తప్ప ముందుకు సాగడం కష్టం.

# ఇంటర్వ్యూలకు 50మంది మాత్రమే అర్హులు

### వందమందిని పిలవడం కుదరదన్న కమిషన్

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): తెలంగాణలో గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు అభ్యర్థులను 1:100 నిష్పత్తిలో ఎంపికచేయాలంటూ ఒకపక్క నిరుద్యోగులు డిమాండ్లు చేస్తుంటే.. పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాత్రం కొత్త నిబంధనలను ఆంగీకరించేది లేదని స్పష్టం చేసింది. గ్రూప్–1 ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల నుంచి 1:50 నిష్పత్తిలోనే 'గ్రూప్–1' మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు ప్రకటించింది. గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలో ప్రతిభ ఆధారంగా మెయిన్స్ పరీక్షకు సాధారణ పరిపాలనశాఖ జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం 1:50 నిష్పత్తిలోనే ఎంపిక చేస్తామని స్పష్టం చేసింది. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షకు అభ్యర్థుల ఎంపికపై హైకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా.. వారి అభ్యర్థనలను పరిశీలించిన టీజీపీఎస్సీ మెయిన్స్ పరీక్షకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపికచేయడం సాధ్యం కాదని తెలిపింది. ఈ మేరకు అభ్యర్థుల అభ్యర్థనలను తిరస్కరిస్తున్నట్లు వెల్లడిస్తూ ఇటీవల టీజీపీఎస్సీ మెమో జారీచేసింది. 'గ్రూప్–1' ప్రిలిమినరీ పరీక్షలో మెరిట్ ఆధారంగా మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని ఇటీవల కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం.. అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించాలని కమిషన్‌కు సూచించింది. చట్టానికి లోబడి వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని, ఆ నిర్ణయాన్ని అభ్యర్థులకు తెలియజేయాలని కమిషన్‌ను ఆదేశించింది. ఈ మేరకు అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించిన టీజీపీఎస్సీ.. వాటిని తిరస్కరిస్తు న్నట్లు పేర్కొంది. ఈ మేరకు హైకోర్టులో మెమో దాఖలు చేసింది. అయితే దీనిపై నిరుద్యోగుల నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలకు లోబడి పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు విడుదల చేసి, ఖాళీలను భర్తీ చేస్తుంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల అభ్యర్థనలను పరిశీలించిన తరువాత వాటిని తిరస్కరిస్తున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.

# అల్లూరి సీతారామరాజు జయంతి

### ఆయన స్ఫూర్తితో గిరిజనులకు న్యాయం చేయాలి

ఏలూరు,జూలై4 (ప్రజా మంటలు): భారత స్వాతంత్ర్య చరిత్రలోసీతారామరాజు 1897 జూలై 4. అనగా హేవళంబి నామ సంవత్సరం, ఆషాఢ మాసం, శుద్ధ పంచమి మఖా నక్షత్రయుక్త వృశ్చిక లగ్నం. వారి స్వగ్రామం ఇప్పటి పశ్చిమ గోదావరి జిల్లాలోని మోగల్లు,అయినా విజయనగరం దగ్గరి పాండ్రంగిలో తాతగారైన మాతామహుడు మందలపాటి శ్రీరామరాజు ఇంట సీతారామరాజు జన్మించాడు... జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మిన వ్యక్తి. స్వతంత్రం కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరుపేదలు, నిరక్షరాస్యులు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా తక్కువ యుద్ధ పరికరాలతో బ్రిటీషు సామ్రాజ్యమన్ని ఢీ కొట్టి ముచ్చెమటలు పట్టించి వీర మరణం పొందిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు..ఏటా, జూలై 4 న, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అతని పుట్టినరోజును రాష్ట్ర పండుగగా జరుపుకుంటుంది.విశాఖపట్నంలో ఉన్న సమయంలో, అల్లూరి సీతారామ రాజు ప్రఖ్యాత భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవకారుడు పృథ్వీ సింగ్‌ను ఆ ప్రాంతంలోని అడవిలో కలిశారు. నివేదిక ప్రకారం, వారు వలస పాలనకు వ్యతిరేకంగా పోరాడారు మరియు వారి మిషన్‌ను కొనసాగించడానికి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్‌ను సందర్శించారు. ఆకస్మిక దాడులు మరియు కుట్ర కేసులకు చిట్టగాంగ్ అప్పట్లో బాగా ప్రాచుర్యం పొందింది. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు గౌరవార్థం 1986లో భారత ప్రభుత్వం అల్లూరి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంపును విడుదల చేసింది.ఒకసారి, సుభాష్ చంద్రబోస్ తన రచనలలో అల్లూరి సీతారామ రాజును ఉదహరించారు మరియు భారతీయు లందరూ ఆయనను స్ఫూర్తిగా చూడాలని పేర్కొన్నారు. అతను రాశాడు,జాతీయోద్యమానికి అల్లూరి సీతారామరాజు చేసిన సేవలను కొనియాడడం నా అదృష్టంగా భావిస్తున్నాను, భారతదేశ యువత ఆయనను స్ఫూర్తిగా చూడాలి.

# కౌలు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

### బ్యాంకు రుణాలపై ఆదేశాలు ఇవ్వాలని వినతి

ఏలూరు,జూలై4 (ప్రజా మంటలు): కూటమి ప్రభుత్వం రాకతో కౌలురైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. అధికారంలోకి వస్తే కౌలు రైతులకు న్యాయం చేస్తామంటూ టిడిపి కూటమి హామీ ఇచ్చింది. దీంతో కౌలు రైతులంతా కూటమి అభ్యర్థులకు ఓట్లేసి జిల్లాలో అన్ని సీట్లు కట్టబెట్టారు. అంతే కాకుండా డిప్యూటీ సిఎం, జనసేన అధినాయకుడు పవన్‌కల్యాణ్ తన ప్రసంగంలో ఎక్కువగా కౌలురైతుల గురించి మాట్లాడు తున్నారు. గత ప్రభుత్వ హయాంలో పంటలు పండక అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతులకు పవన్‌కళ్యాణ్ తన సొంత సొమ్ములు వెచ్చించి ఆర్థిక సాయం అందించడం అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఆయనే ప్రభుత్వంలో కీలక స్థానంలో ఉండడంతో కౌలు రైతులు మరిన్ని ఆశలు పెట్టుకున్న పరిస్థితి ఉంది. కౌలు రైతులకు పంట రుణాల మంజూరులో బ్యాంకర్లకు మార్గ దర్శకాలు జారీచేయాలని అన్నదాతలు కోరు తున్నారు. గత ప్రభుత్వంలో కౌలు రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం కొనసాగిందని అంటున్నారు. పశ్చిమ, ఏలూరు జిల్లాల వ్యాప్తంగా ఖరీఫ్‌లో 4.30 లక్షల ఎకరాల్లో కౌలు రైతులు వరిసాగు చేస్తున్నారు. రెండు జిల్లాల్లో దాదాపు మూడు లక్షల మంది కౌలు రైతులు ఉండగా, వ్యవసాయ సాగులో 70 శాతానికిపైగా వీరే చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా కౌలు రైతులు ఉన్న జిల్లాలు ఇవే. తాము ఏటా బ్యాంకర్ల కమిటీ సమావేశం పెట్టి ఈ ఆర్థిక సంవత్సరంలో పంట రుణాలు ఎంత మేర మంజూరు చేయాలి. కౌలు రైతులకు ఎన్ని రూ. కోట్ల రుణాలు ఇవ్వాలనే దానిపై ప్రభుత్వం టార్గెట్లు పెడుతుండడం జరుగుతోంది. ఇప్పటివరకూ రెండు జిల్లాల్లోనూ కౌలు రైతులకు ఈ ఏడాది ఇచ్చే పంట రుణాలపై టా÷–గ్గ÷ట్లు విధిం చిన పరిస్థితి లేకుండా పోయింది. గతంలో టిడిపి ప్రభుత్వం కౌలు రైతులకు రుణాల మంజూరులో ప్రత్యేక చర్యలు తీసుకుంది. దీంతో కొంతమేర రైతులకు మేలు జరిగింది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత కౌలు చట్టంలో భూ యజమాని అంగీకారం తోనే కౌలు కార్డులు జారీ చేయాలని నిబంధనలు విధించింది. దీంతో కౌలు కార్డులు జారీతోపాటు, పంట రుణాల మంజూరు సైతం అంతంతమాత్రం అన్నట్లుగా పరిస్థితి మారి పోయింది. దీంతో కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కౌలు కార్డులు ఇవ్వకపోవడంతో పంట రుణంగానీ, ప్రభుత్వం అందించిన రైతు భరోసా, దెబ్బతిన్న పంటలకు సాయం, బీమా వంటివి ఏ ఒక్కటీ కౌలు రైతులకు అందలేదు. చివరికి పండించిన పంటను సైతం భూ యజమాని పేరున అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో కౌలురైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఈదుస్థితి నుంచి గట్టెక్కించాలని వారు కోరుతున్నారు.

# ఇరు రాష్ట్రాల సిఎల భేటీతో సమస్యలకు పరిష్కారం

### టీటీడీపీ అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): తెలుగు రాష్ట్రా ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు , రేవంత్ రెడ్డి భేటీతో ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్ముతున్నామని, సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవ చూపటం శుభపరిణామమని టీటీడీపీ అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఎన్టీఆర్ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీడీపీ వైపు చూస్తున్నారని, పాత టీడీపీ నేతలు సొంత గూటికి రావాల్సిందిగా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. తెలంగాణలో బడుగు బలహీనవర్గాలకు తెలుగుదేశం అవసరం ఉందని, త్వరలో టీటీడీపీకి నూతన అధ్యక్షుడిని చంద్రబాబు నియమిస్తారని దుర్గాప్రసాద్ అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం కేసీఆర్ రాజకీయాలు చేశారని, పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు ఏడు మండలాలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఆదివారం చంద్రబాబు ఎన్టీఆర్ భవన్‌లో టీటీడీపీ నేతలు, కార్యకర్తలను కలుస్తారన్నారు. తెలంగాణలో టీడీపీ బలోపేతానికి కార్యాచరణ మెదలు పెడతామని చెప్పారు. శవాల మీద పేలాలు ఏరుకునేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కారం అవ్వకూడదని బీఆర్ఎస్ భావిస్తోందని, కేసీఆర్, జగన్ రాజకీయ బలహీనత వలనే తెలుగు రాష్ట్రాలు నష్టపోయాయని, ఒక్క ఎమ్మెల్యే కూడా బీఆర్ఎస్ పార్టీకి మిగలరని దుర్గాప్రసాద్ వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ కక్షపూరిత చర్యలు

### బిఆర్ఎస్ కార్యాలయాల కూల్చివేత దారుణం
### మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

హనుమకొండ,జూలై (ప్రజా మంటలు): కాంగ్రెస్ సర్కార్ విపక్షంపపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ బాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు చెప్పుకునేందుకు బాధితులు బీఆర్ఎస్ కార్యాలయాలకు వస్తున్నారని.. అది చూసి కాంగ్రెస్ ఓర్వలేక...



పార్టీ కార్యాలయాలను కూల్చివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని నిబంధనల ప్రకారం మేము పార్టీకి కేటాయించామని చెప్పారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా పార్క్ స్థలంలోనే కట్టారని, ఇక్కడి ఎమ్మెల్యే తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, తనపై కూడా అక్రమ కేసు పెట్టాలని చూస్తున్నారని దాస్యం వినయ్ బాస్కర్ అన్నారు. పార్టీ కార్యాలయాల జోలికి వస్తే ఖబడ్దార్.. అంటూ హెచ్చరించారు. తమకిచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రజలే కాపాడుకుంటారని, న్యాయపోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఇటుక పెళ్ల కదిలించినా కూడా హైదరాబాద్‌లోని గాంధీభవన్ కూల్చేస్తామని హెచ్చరించారు. గాంధీభవన్ ఒక్కటే కాదని.. జిల్లా కార్యాలయనూ టచ్ చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. పార్టీ కార్యాలయాలకు భూములు ఇవ్వాలన్న జీవో కేసీఆర్ తెచ్చింది కాదన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ కూడా మాలాగా తీసుకున్నదేనని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జీవోలను అనుసరించే బీఆర్ఎస్ కార్యాలయాలకు అప్పటి తమ ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. పార్టీ కార్యాలయాలను తామేమీ కమర్షియల్‌గా వాడుకోవడం లేదని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ కార్యాలయంలో కొంతభాగం యూనియన్ బ్యాంక్ కు కిరాయికిచ్చారన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేశారని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# చట్టమంటే భయం లేదు..శిక్ష పడుతుందన్న భీతి లేదు

మనదేశంలో చట్టాలంటే భయం లేదు. శిక్షలు పడతాయన్న భీతి కూడా లేదు. తప్పులు చేసినా.. తప్పించు కోవచ్చన్న ధీమా ఉండడమే ఇందుకు కారణం. సామాన్యుల నుంచి రాజకీయ నేతల వరకు అందరిదీ ఇదే భావన. కోర్టుల్లో కేసులు వేయడం..ఏళ్లతరబడి వాయిదాలు వేయడం చూస్తున్నారు. ఏ కేసులో కూడా గట్టిగా శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. గడ్డి కుంభకోణంలో శిక్షపడ్డ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా దర్జాగా ఇప్పుడు ఇంట్లోనే ఉన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉంటూ ఐదేళ్లు సిఎంగా అధికారం వెలగబెట్టారు. ఎపిని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థిక విధ్వంసం సృష్టించినా జంకూబొంకు లేకుండా రాజకీయ ఆలోచనల్లో జగన్ ఉన్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్, ఆయన పరివారం కూడా ఎదురుదాడి విమర్శలతో కాలం గడిపేస్తోంది. బ్యాంకులకు అప్పులు ఎగవేసి విదేశాలకు ఉడాయించిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ తదితరులంతా హాయిగా జివించేస్తున్నారు. చిన్నాచితక కేసుల్లో ఉన్నవారు మాత్రమే జైలుకు వెళ్లడం, సచ్చీలతతో బయటకు రావడం జరుగుతోంది. ఇకపోతే ఇటీవల బీహార్‌లో వరుసగా వంతెనలు కూలుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు వంతెనలు కూలాయని తెలుస్తోంది. ఈ ఘటనల తరవాత కూడా కాంట్రాక్టర్ల లో ఎక్కడా భయం కానరావడం లేదు. కనీసం వారెవరో గుర్తించి అరెస్ట్ చేసినట్లుగా కూడా తెలియడం లేదు. వంతెనలు కూలిన ఘటనల్లో అదృష్టం కొద్దీ ఎవరు కూడా గాయపడడం లేదా చావడం జరగలేదు. ఇకపోతే ఇటీవల ప్రధాని మోదీ ప్రారంభించిన అటల్ వంతెనకు పగుళ్లు రావడం, ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో టర్మినల్ 1 విరిగిపడటం, అయోధ్యలో నీరు లీక్ కావడం, బిహార్‌లో నిర్మాణంలో ఉన్న వంతెనలు కుప్పకూలడం.. వంటి పరిణామాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. వీటికి తోడు తాజాగా మరో ఘటన బయటపడింది. దేశంలో రైళ్ల ప్రయాణ వేగాన్ని పెంచాలనే ఉద్దేశంతో తెచ్చిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లలో నీటి లీకేజీలు అవుతున్నాయి. ఓ రైలు కోచ్‌లోని రూఫ్ నుంచి నీరు కారగా ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కొందరు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి మధ్య నడిస్తున్న వందే భారత్ రైలు నంబర్ 22416లోని ఒక కోచ్ పైకప్పు నుంచి నీరు కారింది. దీంతో సీట్లు తడిచిపోయి, ఫ్లోర్ అంతా నీరు నిండటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వందే భారత్ రైళ్ల తయారీలో నాణ్యత పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో ఘోర ఘటన జరిగింది. ఓదొంగ బాబా కారణంగా 121 మంది మృత్యువాత పడ్డారు. ఇప్పుడా బాబా ఎక్కడున్నారో కూడా తెలియదు. హత్రాస్ జిల్లాలో నిర్వహించిన ఒక మతపరమైన కార్యక్రమం 121 మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలిగొనడం దారుణం. సత్సంగ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంలో 'స్వయం ప్రకటిత దేవుడి' పాదధూళి సేకరించడానికి భక్తులు పోటీ పడటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటుచేసుకుని ఈ దారుణానికి కారణం అయ్యింది. ఇంతమంది చనిపోయినా బాబాను పట్టుకోలేక పోయారు. ఈ ఘటన జరిగిన 24 గంటల తరువాత కూడా సంఘటన స్థలంలోనూ, ఆసుపత్రుల వద్ద హృదయవిదారక దృశ్యాలు కనపడుతున్నాయి. తొక్కిసలాట తరువాత అనేక మంది కనపడకుండా పోయారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మృతదేహాల్లో తమ ఆత్మీయుల కోసం వెతుకుతున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. గాయ పడిన వారిలోనూ కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరగ వచ్చున్న వార్తలు కలవరాన్ని సృష్టిస్తున్నాయి. మరణించిన వారిలో దాదాపు అందరూ పేద, మధ్య తరగతి ప్రజలే కావడం గమనార్హం. నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్ల నుండి విముక్తి లభిస్తుందన్న ఆశతో ఇలాంటి సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన వీరు ప్రాణాలను కోల్పోవాల్సిరావడం బాధాకరం. ఇదంతా దొంగబాబాల కారణంగా జరుగుతున్నదే. ఇలాంటి బాబాలు మనదేశం నిండా వున్నారు. అమాయకత్వం పెట్టుబడిగా వీరంతా వ్యాపారాం చేస్తున్నా పసిగట్టడం లేదు. ఇంతటి విషాదానికి కారణమైన స్వయం ప్రకటిత దేవుడు సూరజ్ పాల్ అకా నారాయణ్ సాకర్ హరి అలియాస్ భోలే బాబా పేరును ఎఫ్ఐఆర్‌లో నిందితునిగా పేర్కొనలేదు. భోలే బాబాపై కనీస నిఘా పెట్టే ప్రయత్నం కూడా చేయలేదు. దీనిని అవకాశంగా తీసుకున్న ఆ 'స్వయం ప్రకటిత దేవుడు' బుధవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైనట్లు వార్తలు వస్తున్నాయి. కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం నుండి, బందోబస్తు ఏర్పాటు వరకు ప్రతిదీ అనుమానాస్పదంగానే కనిపిస్తోంది. గతంలో పోలీస్ శాఖలో కొంతకాలం పనిచేసిన ఈ స్వయం ప్రకటిత దేవునికి లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్లిన చరిత్ర కూడా ఉందని అంటున్నారు. కరోనా సమయంలో 50 మందితో సత్సంగ్ నిర్వహిస్తానని అనుమతి తీసుకుని 50 వేల మందితో ఆ కార్యక్రమాన్ని నిర్వహించి వైరస్ వ్యాప్తికి కారణమైన ఘనత కూడా బాధ్యుడి అంటున్నారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. సామాన్య ప్రజానీకం పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ...సత్సంగ్‌ల పేరుతో వంచన చేస్తున్న బాబాలను కట్టడి చేయాలి. గతంలో ఆశారామ్ బాబా, డేరాబాబాల పాపాలను చూశాం. అయినా ఇంకా ఇలాంటి దొంగబాబాలను నమ్మడం సరికాదు. ప్రభుత్వాల తీరు ఇకనైనా మారాలి. దేవుడి పేరుతోనో, దెయ్యం పేరుతోనో సామాన్యులను భయభ్రాంతులకు గురిచేసి వ్యాపార సామ్రాజ్యాలు నిర్మిం చుకునే ఘరానా వ్యక్తులకు అంటకాగడం మానాలి. తక్షణం భోలే బాబాను అరెస్ట్ చేయాలి. బాధిత కుటుంబాల సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలి. మూఢత్వానికి వ్యతిరేకంగా ప్రజలను చైతన్యపరచ డానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. తనకు తాను భగవంతుడి ప్రతిరూపంగా ప్రచారం చేసుకుంటూ అమాయక జనం ప్రాణాలను పొట్టన పెట్టుకున్న 'భోలే బాబా' బాగోతానికి సంబంధించి అసలు నిజాలు వెలుగులోకి వస్తున్నందున అతడిని వెదికి పట్టుకుని జైల్లోకి తోయాలి. తనను నమ్మే వారిని భోలే బాబా అనేక మూఢ నమ్మకాలతో ముంచేశాడని తెలుస్తున్నది. ముఖ్యంగా తాను నిర్వహించే సత్సంగ్‌లలో ఇచ్చే పవిత్ర జలం తాగితే భక్తుల సమస్యలు తీరిపోతాయనే ప్రచారం చేయించాడు. తన పాదధూళి కూడా పవిత్రమైనదని, బాబా నడిచిన నేలపై మట్టిని తాకినా అదృష్టం వరిస్తుందనే నమ్మకాన్ని సృష్టించాడు. ఇవి నమ్మి ఉత్తరప్రదేశ్‌తో పాటు ఉత్తరాఖండ్, హరియాణా, రాజస్థాన్‌తో పాటు ఢిల్లీ నుంచి పెద్ద ఎత్తున జనం భోలే బాబా దర్శనం కోసం వచ్చే వారు. ఇలా వచ్చిన వారంతా మృత్యువాత పడడం మానవతప్పిదంగానే చూడాలి. ఇలా దేశంలో చట్టాలంటే భయం లేకుండా పోవడానికి శిక్షలు పడకపోవడమే కారణం. తప్పులు చేసిన వారికి కఠిన శిక్షలు వేసేలా మన చట్టాలు ఉండాలి. నిర్ణీత కాలంలో విచారణ సాగాలి. అప్పుడే వంతెనలు కట్టేవారు నాణ్యత పాటిస్తారు. తప్పు చేయాలంటే జంకుతారు.

# కృత్రిమ మేధస్సుకు ఆ మేధస్సు ఎలా సాధ్యం?





కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, అనేది కంప్యూటర్లు మరియు యంత్రాలతో మానవ మేధస్సును అనుకరింపజేసే అభివృద్ధి చెందుతున్న గొప్ప సాంకేతికత. మిషన్ లెర్నింగ్() మరియు డీప్ లర్నింగ్ యొక్క ఉప భాగాలు. కృత్రిమ మేధస్సు సుదీర్ఘమైన చరిత్రను కలిగి ఉంది. పరిశోధన 1950లలో ప్రారంభమైంది. 1960లలో యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ మానవ తార్కికతను అనుకరించడానికి కంప్యూటర్‌లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ూ× ని ఉపయోగించింది. "ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్" అనే పదాన్ని 1956లో జాన్ మెక్‌కార్తీ అనే అమెరికన్ కంప్యూటర్ శాస్త్రవేత్త రూపొందించారు. ఈయన అలాన్ ట్యూరింగ్, మార్విన్ మిన్స్కీ, అలెన్ న్యూవెల్ మరియు హెర్బర్ట్ సైమన్‌లతో పాటు కృత్రిమ మేధస్సు వ్యవస్థాపకులలో ఒకరు. కాన్పూర్ ప్రొఫెసర్. హెచ్ ఎన్. మహాబల 1960లలో భారతదేశంలో మొట్టమొదటి ప్రోగ్రామ్‌లలో ఒకదాన్ని నిర్వహించారు. ఇది భవిష్యత్ పరిశోధనలకు పునాది వేసింది. యు ఎన్ ది పి ద్వారా 1986లో రూపొందించబడిన నాలెడ్జ్-బేస్డ్ కంప్యూటింగ్ సిస్టమ్స్(ఖదీజూ) కూడా భారతదేశం పై దృష్టి పెట్టడానికి మార్గం సుగమం చేసింది. సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, యాపిల్ సిరి, అమెజాన్ అలెక్సా, నెట్‌ఫ్లిక్స్ మరియు అమెజాన్ లు వినియోగదారుల కొరకు ఉపయోగించే రికమండేషన్ సిస్టమ్స్ మొదలగునవి %ూ×% యొక్క అత్యంత ప్రసిద్ధ ఉదాహరణలు.

ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది విశ్వవ్యాప్త పదంగా మారింది. ఇది మన రోజువారీ జీవితాలతో ముడిపడి పోతుంది. మీరు మీ ఫోన్‌ని ముఖ గుర్తింపుతో అన్‌లాక్ చేసిన క్షణం నుండి మీకు ఇష్టమైన వివిధ రకాల స్ట్రీమింగ్ సర్వీసెస్ పై మీ వ్యక్తిగతమైన సిఫార్సుల వరకు ూ× నిశ్శబ్దంగా తెర వెనుక పని చేస్తుంది. అయితే, %ూ×% కి ఈ "తెలివితేటలు" ఏవలా సాధ్యం అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా?...దీనికి సమాధానం ూ× కి అబ్బుర పరిచే మేధస్సును పంచి నడిపించే ఆ అదృశ్య శక్తి గణిత శాస్త్రమే. గణితం కేవలం చాక్ బోర్డుపై సమీకరణాలను సాధన చేయడం కోసమే కాదు. మన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని వివరించడానికి, నమూనాలను గుర్తించడానికి మరియు అంచనాలు రూపొందించడానికి గణిత శాస్త్రం ఒక శక్తివంతమైన భాష. గణిత శాస్త్రానికి ఉన్న ఈ సామర్థ్యమే %ూ×% యొక్క మాయాజాలాన్ని బలపరుస్తుంది. కృత్రిమ మేధస్సు యొక్క అద్భుతమైన పరిణామాలకు మరియు సామర్థ్యాలకు గణిత శాస్త్రం మూలాధారం. %ూ×% వ్యవస్థలు జ్ఞానాన్ని పొందడానికి, తార్కికంగా ఆలోచించడానికి మరియు సమాచారం ఎంపిక చేసుకోవడానికి పునాది గణితమే.

అల్గరిథమ్స్ కృత్రిమ మేధస్సుకు గుండెలాగా పనిచేస్తాయి. అల్గరిథమ్స్ అంటే ఒక సమస్యను పరిష్కరించడానికి కంప్యూటర్ అనుసరించవలసిన సూచనల సమితి. ఈ అల్గరిథమ్స్ గణిత శాస్త్రానికి సంబంధించిన వివిధ శాఖల నుండి నిర్వచించి, అభివృద్ధి పరిచినవే. ఒక డేటాను రిప్రజెంట్ చేయడానికి మరియు మార్చడానికి, చిత్రాన్ని గుర్తించడానికి, చిత్రంలోని ఫిక్సల్స్ ను విశ్లేషించడానికి, మరియు వస్తువులను గుర్తించడానికి గణిత శాస్త్రంలోని "లేనియర్ ఆల్జీబ్రా" కృత్రిమ మేధస్సుకు మూలాధారమైనది. లీనియర్ ఆల్జీబ్రా లోని మ్యాట్రిక్స్ మరియు వెక్టర్స్ డేటా రిప్రజెంటేషన్ మరియు ట్రాన్స్ఫర్మేషన్ కోసం ఉపయోగించబడతాయి. %ూ×% చాట్‌బాట్స్ వర్డ్ ఎంబెడింగ్స్ వంటి పనులలో లీనియర్ ఆల్జీబ్రా ను ఉపయోగిస్తాయి, ఇవి విశ్లేషణ మరియు అవగాహన కోసం పదాలను న్యూమరికల్ వెక్టర్లుగా మారుస్తాయి.

మోడల్‌లను ఆప్టిమైజ్ చేయడంలో గణిత శాస్త్రంలోని "కాలిక్యులస్" కీలక పాత్ర పోషిస్తుంది. కాలిక్యులస్లో "గ్రేడియంట్ డిసెంట్" వంటి పద్ధతులు లోపాలను తగ్గించడం (మినిమైజింగ్ ఎర్రర్స్) ద్వారా, %ూ×% సిస్టమ్‌లు కాలక్రమేణా వాటి పనితీరును తెలుసుకొని, మెరుగుపరుచు కోవడంలో సహాయపడుతుంది. న్యూరల్ నెట్వర్క్‌కు శిక్షణ ఇవ్వడానికి ముఖ్యమైన అల్గోరిథం "బ్యాక్రోపగేషన్", కాలిక్యులస్ సూత్రాలపై ఆధారపడుతుంది.

డేటాపై ఆధారపడి పని చేస్తుంది. కానీ, డేటా చాలా అరుదుగా పరిపూర్ణంగా ఉంటుంది. గణిత శాస్త్రంలోని "ప్రాబబిలిటీ అండ్ స్టాటస్టిక్స్" విభాగం అనిశ్చితిని తొలగించి అసంపూర్ణ సమాచారంతో కూడా సమాచార నిర్ణయాలు తీసుకోవడానికి ూ× ని సన్నద్ధం చేస్తుంది. స్పామ్ ఫిల్టరింగ్ లేదా మోసాన్ని గుర్తించడంలో కృత్రిమ మేధస్సు కు "ప్రాబబిలిటీ అండ్ స్టాటస్టిక్స్" చాలా కీలకం. ఇది డేటాను విశ్లేషించడానికి, నమూనాలను గుర్తించడానికి మరియు సంభావ్యతను లెక్కించడం లో ూ× కి ఉపయోగపడది. ఉదాహరణకు, నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ లో వివిధ రకాల వాక్యాలను వివరించడానికి "బేసిన్ ఇన్ఫరెన్స్" ను %ూ×% లో ఉపయోగిస్తారు.

"బ్రాంచ్ ఆఫ్ స్టాటస్టిక్స్", మోడల్ డేటా నుండి ఎంత బాగా నేర్చుకోగలదో మరియు చూడని ఉదాహరణలను ఎంత బాగా సాధారణీకరించగలదో అర్థం చేసుకోవడానికి అవసరమైన సైద్ధాంతిక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది. %ూ×% మోడల్ శిక్షణ డేటా పై బాగా పనిచేసి కొత్త డేటాలో విఫలమైతే "బ్రాంచ్ ఆఫ్ స్టాటస్టిక్స్" ఓవర్ ఫిట్‌ని నిరోధించడంలో సహాయపడుతుంది. గణిత శాస్త్రంలోని "మల్టీవియరబుల్ కాలిక్యులస్" విస్తారమైన డేటాలో కావలసిన నమూనాలను గుర్తించడానికి కి సహాయపడుతుంది.

ముగింపు మాటగా, కృత్రిమ మేధస్సు నమూనాలను రూపొందించేటప్పుడు, పారదర్శకత, నైతికత మరియు నిష్పాక్షికతను ఖచ్చితంగా పాటించాలి లేకపోతే ఈ అద్భుతమైన సాంకేతికత మానవ సమాజానికి ముప్పుగా పరిణమిస్తుంది. మానవులు సృష్టించిన "కృత్రిమ మేధస్సు" వంటి సాంకేతికతలు మానవ మేధస్సును కొంత వరకు అనుకరించగలవు, కానీ దేవుడు మానవులకు జన్మతః ఇచ్చిన సృజనాత్మకతను, భావోద్వేగాలను ఎప్పటికీ భర్తీ చేయలేవు .

నసుబోలు రాజశేఖర్,
పెద్ద తాడేపల్లి,తాడేపల్లిగూడెం,
8330969808

# సేవానిరతికి ప్రతిరూపం కంచర్ల సుగుణమణి

## జూలై 5.. కంచర్ల సుగుణమణి వర్ధంతి



రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

భారతదేశ చరిత్రలో మహిళా నేతలు పోషించిన పాత్ర విశిష్టమైనది. సంఘ సేవ చేసేవారు ఎంతో మంది ఉండవచ్చు. కాని సంఘ సేవే పరమావధి గా తమ జీవితాలను అంకితం చేసే వారు బహు అరుదుగా వుంటారు. ఆలాంటి త్యాగ మూర్తులలో అగ్ర భాగాన నిలుస్తారు కంచర్ల సుగుణమణి. ఆమె ప్రముఖ సంఘ సేవకురాలు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ కు అసలు సిసలైన అనుచరురాలిగా ఆమె సుప్రసిద్ధురాలు. ఆమె 1919, నవంబర్ 27వ తేదీన కాకినాడలో గురుజు వెంకటస్వామి, సూర్యనారాయణమ్మ దంపతులకు జన్మించారు. ఆ రోజులలోనే ఈమె మగపిల్లలతో సమానంగా మహారాజా కాలేజీలో డిగ్రీ చదివారు. చిన్నప్పటినుండి మంచి వాతావరణంలో పెరగడంవల్ల ఆమెకు సేవాభావం అలవడింది. ఆమె వివాహం గాంధేయవాది కంచర్ల భూషణంతో జరిగింది. ఆ రోజుల్లోనే కట్నకానుకలు వద్దని, చదువు, సంస్కారం వున్న అమ్మాయి కావాలని కంచర్ల భూషణం ఆమెను వివాహం చేసుకున్నారు.

ఆమె చదువుకునే రోజులలోనే భూకంపాలు, వరదలు, ఉప్పెనలు వచ్చినప్పుడు, ఇంటింటికీ వెళ్ళి విరాళాలు సేకరించి కాలేజీ యాజమాన్యానికి అప్పగించారు. తనలోని తపనను అక్షరాలతో పొదిగి గృహలక్ష్మి, భారతి వంటి పత్రికలకు వ్యాసాలు వ్రాసింది. స్త్రీ జనోద్ధరణ కోసం 1937లో లిటిల్ లేడీస్ ఆఫ్ బృందావన్ అనే సంస్థ ప్రారంభించారు. భర్త ఉద్యోగరీత్యా ఈమె ఢిల్లీ వెళ్ళారు. ఆకాశవాణిలో ఆమె తొలి తెలుగు ప్రసంగం ఢిల్లీ నుండి ప్రసారమయింది. 1944 సంవత్సరంలో భర్తకు బదిలీ కావడంతో మద్రాసుకు మకాం మార్చారు. భర్త ప్రోత్సాహంతో, ఆమె దుర్గాబాయమ్మను సందర్శించి ఆమెతో పాటుగా సేవ చెయ్యాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. దుర్గాబాయమ్మ దానికంగీకరించి ఆమెకు "ఆంధ్రమహిళ" పత్రిక పూర్తి బాధ్యతను అప్పగించింది.

భర్త ఉద్యోగరీత్యా అరకు వెళ్ళినప్పుడు అక్కడి గిరిజనుల పూరిళ్ళు, ఆహారం, భాష, కట్టుబాట్లు విచిత్రంగా వుండటం ఆమె గమనించారు. అక్కడి అనారోగ్యాలూ, విష జ్వరాలూ, కొండదేవతలకిచ్చే నరబలులు, జంతు బలులూ చూసి చలించి పోయి, మద్రాసులోని స్త్రీ శిశు సంక్షేమ అధికారి పారిజాతం నాయుడికి లేఖ రాశారు. ఆమె సహకారంతో ఒక సంక్షేమ కేంద్రాన్ని స్థాపించి, తమ కాలనీలోని స్త్రీల సహకారంతో పిల్లలకు చదువు, ఆటపాటలు, కుట్లు, పారిశుధ్యం నేర్పుతూ సుగుణమణి ఐదు సంవత్సరాలు వారికి సేవ చేశారు. ఇప్పటికీ అక్కడ ఆ కేంద్రంలో స్త్రీలకు, పిల్లలకు చదువు, వృత్తివిద్యలు, ఆరోగ్య సూత్రాలు నేర్పుతున్నారు.

1944 నుంచీ ఆలిండియా రేడియోలోనూ, టి.వి. వచ్చిన తరువాత అన్ని ఛానల్స్‌లోను ఎన్నో స్త్రీల సమస్యల గురించి తన నిశ్చితాభిప్రాయాలను వెలిబుచ్చుతూనే ఉండేవారు. శిశువుల నుంచీ వృద్ధుల దాకా స్త్రీలను ఆదుకోవాలనే ఆశయంతో సుందర్ నగర్‌లో వృద్ధాశ్రమం ఏర్పాటు చేశారు.

ఆమె దుర్గాబాయమ్మ కోరిక మేరకు 1957 అక్టోబరులో హైదరాబాదు వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకున్నారు. "ఆంధ్ర మహిళాసభ" హైదరాబాద్ శాఖను అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. లా మొదలైన సేవ మరణించే వరకూ లక్షలలో విరాళాలు సేకరిస్తూ "ఆంధ్రమహిళాసభ"ను శాఖోప శాఖలుగా విస్తరిస్తూ, కొన్ని శాఖలకు కార్యదర్శిగా, సలహాదారుగా సేవలు చేస్తూ, 6 ఏళ్ళు అధ్యక్షురాలిగా సమర్ధ వంతంగా ఆ పదవిని నిర్వహించారు. దుర్గాబాయమ్మ మరణించాక 'ఆంధ్ర మహిళాసభ' పూర్తి బాధ్యతలను చేపట్టారు. ట్రస్ట్ బోర్డ్‌కి మరణించే వరకు తన సహాయ సహకారాలను అందించారు.

"ఆంధ్ర మహిళ" పత్రిక పూర్తి బాధ్యత సుగుణమణి తీసుకున్నారు. అందులో కనుపర్తి వరలక్ష్మమ్మ, ఆచంట రుక్మిణమ్మ, కాంచనపల్లి కనకాంబ మొదలైన ఆనాటి ప్రముఖ రచయిత్రుల వ్యాసాలను ప్రచురించటమే కాదు, తనూ స్వయంగా వ్రాసి పత్రికను తీర్చిదిద్దారు. ప్రూఫులు దిద్దటం దగ్గరనుంచీ, స్టాంపులు అంటించి నడిచివెళ్ళి పోస్ట్ చెయ్యటం దాకా అన్ని బాధ్యతలూ ఈమే నిర్వర్తించే వారు..

1991లో: ఛైల్డ్ వెల్ఫేర్‌కి గాను నేషనల్ అవార్డు అప్పటి ప్రెసిడెంట్ చేతుల మీదుగా, 1991లో శిరోమణి ఇన్‌స్టిట్యూట్, న్యూఢిల్లీ వారి చేత వికాసశ్రీ అవార్డు 1993 లో భరతముని కళా అవార్డు, 1994లో రాజీవ్‌రత్న నేషనల్ అవార్డు, 2000లో మిలీనియమ్ అవార్డు, 200లో రామకృష్ణ మఠ్ ద్వారా లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2001లో ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా హైదరాబాద్ పెరల్ సిటీ జూనియర్ ఛాంబర్ వారిచె హైదరాబాద్ పెరల్ అవార్డు, 2002లో గాంధీగారి మనుమరాలు, తారాగాంధీ చటర్జీ ద్వారా సర్వోదయా సంస్థ అవార్డు, 2005లో రామినేని ఫౌండేషన్ విశేష పురస్కారం, కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ ఉత్తమ సంఘసేవకురాలు పురస్కారం, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అవార్డు, ఇందిరా ప్రియదర్శిని ప్రతిభా అవార్డు తదితర పురస్కారాలు, సన్మానాలు పొందారు. ఆమె తన 99వ యేట 2017, జూలై 5వ తేదీ బుధవారం హైదరాబాదులో మరణించారు.

# కవిత్వం

### పచ్చని గొడుగులు (బాల గేయం)

గొడుగులమ్మా
గొడుగులు

ఎండకు వాడే గొడుగులు
నీడ నిచ్చేటి గొడుగులు
తోడు వచ్చేటి గొడుగులు

రంగు రంగుల గొడుగులు
ఎగిరే పక్షుల హంగులు
పూల తోటలే గొడుగులు
పాల నవ్వులే మడుగులు

ఇంద్ర ధనస్సే గొడుగులు
చంద్ర యశస్సే గొడుగులు
మనస్సు దోచే గొడుగులు
వయస్సు దాచే గొడుగులు
కరమున విరిసే పువ్వులు
వరమే వానకు గొడుగులు
అడు గడుగునా గొడుగులు
పడతి మురిసేటి గొడుగులు

అవని అంతటా గొడుగులు
పావనమంటా గొడుగులు
ముచ్చట గొల్పే గొడుగులు
పచ్చని తరులే గొడుగులు

- గుండాల నరేంద్రబాబు,
9493235992

### పాలిట్రిక్స్

ఒకరు మైకు దంచేస్తే
ఒకరు లేచి ఎగరడం,
అధ్యక్షుడు ఆపమంటే
ఆయననే కరవడం !

కాళ్ళు లాగుతుంటే
కష్టపడి క్యూ లో,
ఓటేసిన ఓటరు
పూలా ఈ జూలో ?!

న్యాలకంటి నారాయణ
9346200066

## బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన గునుకులపల్లి గ్రామవాసి కొమ్మెర రిషిత రెడ్డి

చిగురుమామిడి జూలై 04 (ప్రజా మంటలు):





మండలం గునుకులపల్లి గ్రామ వాసి కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి కూతురు రిషిత రెడ్డి బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు ఎస్.ఎస్.సి. ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలో చదివి 10 జీపిఏ సాధించిన విద్యార్థిని రిషిత రెడ్డి ని లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ %ఠ% రెడ్డి సంక్షేమ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందించారు. నేడు బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన కొమ్మెర రిషిత రెడ్డి సీటు సాధించడం పట్ల లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదె రఘు నాథ్ రెడ్డి రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కంది రాజశేఖర్ రెడ్డి రైతు సంఘం అధ్యక్షుడు కాంతల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎల్కతుర్తి మండల ఎంపిటిసి ల వీడ్కోలు సన్మానం

ఎల్కతుర్తి జులై 04 (ప్రజామంటలు):





ఎల్కతుర్తి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ సభ్యుల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎంపిపి మేఖల స్వప్న, వైస్ ఎంపిపి తంగెడ నగేష్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు ఎంపీటీసీలను మంత్రి పొన్నం ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. సమావేశంలో హన్మకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్. ఎల్కతుర్తి మండల పరిషత్ సభ్యుల 5 సంవత్సరాల కాల పరిమితి పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. పదవి కాలం పూర్తి చేసుకున్న ఎల్కతుర్తి మండల ప్రజా పరిషత్ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతున్న. వారు మరిన్ని పదవులతో ముందుకు రావాలి. రాజకీయాలకు రిటైర్మెంట్ ఉండదు. నిత్యం ప్రజాసేవ లోనే ఉండాలి. మహిళలను ఉద్దండ రాజకీయ నాయకులుగా ఎదిగారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు చట్ట సభల్లో సోనియా గాంధీ ఇచ్చారు. మీ సేవలు ప్రజలు మర్చిపో ,మీ శ్రమ ను కొనసాగించాలి. నేను ఎమ్మెల్యే గా ఆరు నెలలు పూర్తి చేసుకున్న. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురండి. రాజకీయాలు కలుషిత వాతావరణంగా మారిపోయాయి. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఒక యుద్ధం లాగ చర్చలు జరిగేవి బయటకు వచ్చి చాయ్ తాగేది అది ప్రజాస్వామ్యం. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితి రావాలి. నా టర్మ్ అయిపోయిందని బాధపడకూడదు. ఉత్సాహంగా ప్రజా సమస్యల్లో పాల్గొనాలి. ఎల్కతుర్తి మండల అభివృద్ధికి అంత కలిసి కృషి చేయాలి. త్వరలో సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు పోతాం. మీరు మళ్ళీ ప్రాతినిధ్యం వహిస్తారు. మీ అందరికీ శుభాకాంక్షలు. ప్రతి సమావేశం ముగింపులో జై తెలంగాణ అనాలని అధికారికంగా చేస్తామని వరంగల్ తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో చెప్పాను.

## చిగురుమామిడికి గొప్ప పేరు తెచ్చారన్న రాజకుమార్

చిగురుమామిడి జూలై 04 (ప్రజామంటలు):





మండల కళాకారుల కమిటీ ఆధ్వర్యంలో లంబాడిపల్లి గ్రామానికి చెందిన చందబోయిన పరశు రాములు, చిగురుమామిడి గ్రామానికి చెందిన కుతాడి కొమురయ్య లకు తెలుగు వెలుగు సాహితీ అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ నంది అవార్డు అందుకున్నందుకు చిగురుమామిడి మండల కళాకారులు వారికి శాలువాతో సన్మానం చేసి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ మాట్లాడుతూ.... చిగురుమామిడి మండలానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇలాగే మరెన్నో అవార్డులు పురస్కారాలు పొంది మండలానికి గొప్ప పేరును తేవాలని కోరుతూ ఇరువురికి చిగురుమామిడి మండల కళాకారుల కమిటీ తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య బాధ్యులు మల్లం బాలయ్య, నిలిగొండ కిషన్, మల్లం శ్రీనివాస్, పోలోజు కుమారస్వామి, వడ్లూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో తరలిస్తున్న పటిక బెల్లం పట్టివేత



అక్కన్నపేట జూలై 04 (ప్రజామంటలు):

హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేట మండల నందారం క్రాస్ రోడ్ వద్ద మంగళవారం, హుస్నాబాద్ ఎక్సైజ్ టీం తో పాటు సిద్దిపేట ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది మరియు చేర్యాల సిబ్బంది నిర్వహించిన రూట్ వాచ్ లో ఒక ఆటో రిక్షా లో తరలిస్తున్న (400) కిలోల పటిక తో పాటు (8) లీటర్ల నాటు సారా స్వాధీనం చేస్కుని, స్టేషన్ ఘనపూర్ కు చెందిన భాషబోయిన లింగం, బాషబోయిన విజయ, అక్కన్నపేట చౌట కుంట తండ కు చెందిన భూక్యా శంకర్ లతో పాటు ఇట్టి పటిక సరఫరా చేసిన ధూల్ మిట్ట మండలానికి చెందిన బానోతు శ్రీనివాస్ (పరారీలో) ల పై కేసు నమోదు చేసినట్లు హుస్నాబాద్ ఎక్సైజ్ సి ఐ పవన్ తెలిపారు. ఈ తనిఖీల్లో టాస్క్ ఫోర్స్ సిఐ శ్రీధర్, హుస్నాబాద్ ఎస్సై దామోదర్, చేర్యాల ఎస్సై సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎస్.పి. గా భాధ్యతలు స్వీకరించిన కె. అశోక్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంఘం నాయకులు

జగిత్యాల జులై 04 (ప్రజామంటలు):

జిల్లాకు వచ్చిన నూతన ఎస్.పి. ని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు విచ్చేసిన నూతన ఎస్.పి ని కలిసి వారికి బొకే అందించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి మహిళా నాయకురాలు బండపెల్లి మల్లీశ్వరి బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు ముగుస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన జడ్పీ చైర్ పర్సన్ వసంత

జగిత్యాల జులై 04 (ప్రజామంటలు):





జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా పదవీ బాధ్యతలు ముగుస్తున్న సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటిన జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రాబోయే భవిష్యత్తు తరాలకు నీళ్లను కొనుగోలు చేసే విధంగా గాలిని కొనుగోలు చేసే దుస్థితి రాకుండా ఉండేందుకు గ్రామీణ ప్రాంతాల్లో పచ్చ దనం పరిశుభ్రత పై దృష్టి పెట్టి హరిత–హారం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతి పల్లెలో పచ్చటి చెట్లతో ఆహ్లాదకరమైన వాతవరణాన్ని సృష్టించిన ఘనత గౌ.తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రవేశ పెట్టిన అనేక సంక్షేమ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ గా ఐదు సంవత్సరాల పదవి కాలంలో నాకు చాల ఇష్టమైన కార్యక్రమం హరిత హారం అనే అన్నారు. ఐదు సంవత్సరాల పదవి కాలంలో దాదాపుగా 380 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, మంకీ ఫుడ్ కోర్టు, అహ్లాదకరమైన చెట్లను నాటి రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలిపి అనేక అవార్డులను పొందామంటే దినంతటికి కారణం స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మరియు అధికారుల సమన్వయంతోనే సాధ్యం అయిందని అన్నారు. హరిత హారం అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి మీ పుట్టిన రోజున కాని మరేదైనా శుభకార్యం రోజున ఒక్క మొక్కను నాటి భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని ఇవ్వచ్చున్నారు. గత ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని కొనసాగింపుగా ఇప్పటి ప్రభుత్వం వనమహోత్సవంగా పేరు మర్చారు. జగిత్యాల జిల్లా ప్రజలందరం భాగస్వామ్యమై కలిసి కట్టుగా ఇంటిల్లి పాదినీ ఆరోగ్యకరంగా ఉంచుకునేందుకు చెట్లను నాటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిప్యూటీ సీఈఓ రఘువరణ్ పిఆర్ఈఈ రహమాన్ మరియు జిల్లా పరిషత్, పంచాయితి రాజ్ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులర్పించిన జెడ్పి చైర్ పర్సన్

జగిత్యాల జూలై 04 (ప్రజామంటలు):



తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జగిత్యాల జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్. ఈ సంధర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటం బలమైన ఉద్యమంగా మారడానికి 19 ఏళ్ల దొడ్డి కొమురయ్య అమరత్వం ప్రధాన కారణం అని తెలంగాణ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి త్యాగాన్ని స్మరిస్తూ ఘన నివాళులు అర్పిస్తున్నమని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల మల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దయ్యాల మల్లారెడ్డి, భగవాన్ మరియు కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన రైతు చిన్న నర్సయ్య, రైతు బీమా నామిని వివరాల సేకరణ

ఇబ్రహీంపట్నం జూలై 04 (ప్రజామంటలు):



గిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో మైలారపు చిన్న నర్సయ్య గత వారం క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మృతుడి రైతు బీమా వివరాలను వ్యవసాయ విస్తారణ అధికారి గురువారం నామిని మైలరపు లలిత ఆధార్ కార్డ్,బ్యాంకు పాస్ బుక్ తదితర వివరాలకు సంబంధించినవి పరిశీలించి, మృతుడి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఇన్సూరెన్స్ డబ్బులను అందించేందుకు, ఉన్నతాధికారులకు పత్రాలను పంపనున్నట్లు ఏఈఓ హరీష్ తెలిపారు. వారితో నాయకులు పెంట లింబాద్రి, ఆరె రమేష్ మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.



## గంజాయి ముఠా గుట్టు రట్టు చేసిన ధర్మపురి పోలీసులు

జగిత్యాల జులై 04 (ప్రజామంటలు):

గంజాయి ముఠా ను జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీసులు గుట్టు రట్టు చేశారు. జగిత్యాల డీఎస్పీ డి. రఘు చందర్ వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపియస్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లలో గంజాయి నిర్మూలనకు జగిత్యాల డీఎస్పీ, డి. రఘు చందర్ ఆద్వర్యంలో, ధర్మపురి సిఐ రామ్ నరసింహా రెడ్డి, ధర్మపురి యస్ఐ పి. ఉదయ్ కుమార్ వారి సిబ్బందితో ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాయి తరలిస్తున్న నిందుతులను పట్టుకోనైనది. వివరాల్లోకి వెళ్తే గత రెండు సంవత్సరాల నుండి నిందితులు బత్తిని చందు 23 (సం.లు) రాయపట్నం, గొల్ల వెంకటేష్ (25సం.లు), రాయపట్నం గంజాయి తాగుటకు బానిస అయి, అది తాగకుంటే వారికి, అంత పిచ్చి లేసినట్టు అయితుంది. వారి ఖర్చులకు పైసలు లేకపోవడం వలన, గంజాయి ఎక్కడైన తక్కువ ధరకు కొని, ఇక్కడకు తీసుకవచ్చి తాగే అంత తాగి మిగిలిన గంజాయి ఎక్కువ ధరకు అమ్మితే పైసలు ఎక్కువ వస్తయని దాని తోటి వారి ఖర్చులు ఎల్లతీసుకుంటు, జల్సాలు చేయవచ్చు అని నిందితులు నిర్ణయించుకున్నారు. గంజాయి ఎక్కడ దొరుకుతుందని తెలుసుకోగ వారి స్నేహితుడు రాము అనే వ్యక్తి వద్ద దొరుకుతుందని తెలుసుకొని రెండు నెలల క్రితం అతని వద్ద గంజాయి తీసుకొని వారిద్దరూ తాగే అంత తాగి, మిగిలింది. చుట్టుప్రక్కల గ్రామాల్లో ఎక్కువ ధరకు అమ్మాలనే ఉద్దేశంతో బత్తిని చందు తన హెూండా డిఐఓ మోటార్ సైకిల్ బి.నం.టీ.ఐ. 07 జెయం 3091 మోటార్ సైకిల్ సీటు కింద గంజాయిని పెట్టుకోగా గొల్ల వెంకటేష్ తన హెూండా షైన్ బి.నం.టీ యస్ 21ఈ 2963 మోటార్ సైకిల్ పెట్రోల్ ట్యాంక్ కవర్లో గంజాయిని పెట్టుకోని ఎవరికైనా అమ్ముదామని ధర్మపురి వైపు వస్తుండగా సాయంత్రం 6.15 గంటలకు ధర్మపురి యచ్ పి పెట్రోల్ పంప్ వద్దకు రాగేనే ధర్మపురి సి.ఐ., రాం నరసింహా రెడ్డి, ధర్మపురి యస్ ఐ పి .ఉదయ్ కుమార్, సిబ్బంది ఎయస్ఐ – యస్. సూర్య నారాయణ రాజు, హెడ్ కానిస్టేబుల్స్– ఎం .శంకర్, డి .వెంకటయ్య, యస్. రామ స్వామి, కానిస్టేబుల్స్ ఎం. రమేష్, జీ. నవీన్ కుమార్, బి .రమేష్ నాయక్ నిందితులను పట్టుకొని పంచుల సమక్షంలో నిందుతుల వద్ద నుండి 2.070 కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిల్స్ ని స్వాదీనపర్చుకున్నారు. స్వాదీన పరచుకున్న గంజాయి విలువ రూ. 40,000 వుంటుంది అని డీఎస్పీ తెలిపారు. మరో నిందితుడు రాము పరారిలో వున్నారు. నిందితులను పట్టుకొని గంజాయి 2.070 కిలోలు సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ, డి. రఘు చందర్, ధర్మపురి సిఐ , రాం నరసింహా రెడ్డి , ధర్మపురి యస్ఐ పి. ఉదయ్ కుమార్, సిబ్బంది ఎయస్ఐ యస్. సూర్య నారాయణ రాజు, హెడ్ కానిస్టేబుల్స్– ఎం .శంకర్, డి .వెంకటయ్య, ఎస్. రామ స్వామి, కానిస్టేబుల్స్ ఎం. రమేష్, జీ. నవీన్ కుమార్, బి. రమేష్ నాయక్ సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపియస్ అభినందించారు.

## ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక కొమురయ్య

### కలెక్టర్ బి. సత్య ప్రసాద్



జగిత్యాల జులై 04 (ప్రజామంటలు):

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక కొమురయ్య జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమీకృత సముదాయంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తొలిసారిగా నూతన ప్రజాస్వామిక విప్లవ మార్గంలో సాయుధ పోరాట జెండాను చేబూని దేశానికి వేగుచుక్కగా తెలంగాణ నిలిచిందని, ఆఅ వీరోచిత రైతాంగ సాయుధ పోరాటంలో అడుగుపెట్టి భూమికోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం జరిగిన పోరులో రజాకార్ల ముష్కరుల తుపాకి తూటాలకు నెలకొరిగిన సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, అతని జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని సాయుధ పోరాట అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం మరవలేనిదని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, రఘువరన్, కలెక్టరేట్ ఏ.ఓ. హనుమంత రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి

జగిత్యాల జూలై 04 (ప్రజామంటలు):



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను, పోరాటస్ఫూర్తిని, ప్రపంచానికి చాటిన నిప్పు కణిక, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు శ్రీ దొడ్డి కొమరయ్య గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ప్రతి ఒక్కరు నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం పట్టణాధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో–ఆర్డినేటర్ హృషికేష్, ముద్దం గంగారెడ్డి, బీసీ సంక్షేమ సంఘం మహిళా నాయకురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరణ

## రాక్స్ ఐటీ పార్కు ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు

హనుమకొండ (ప్రజా మంటలు): రాష్ట్రంలోని ద్వితీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ విస్తరించాలన్నదే తమ సంకల్పమని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. హనుమకొండలో రాక్స్ ఐటీ పార్కును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఐటీ పరిశ్రమకు పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. విదేశాల్లోని తెలంగాణ వాసులు రాష్ట్రానికి వచ్చి ఐటీ కార్యాలయాలు స్థాపించాలని కోరారు. 'ఎన్నారైలకు ఇక్కడ అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తాం. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటాం. పారిశ్రామికంగా హనుమకొండ, వరంగల్ అభివృద్ధి చెందుతాయి. చిన్న, మధ్యతరహా పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తాం. ప్రైవేటు పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం' అని శ్రీధర్‌బాబు తెలిపారు.

## కెకె సేవలను పార్టీ వినియోగించుకుంటుంది

## అవసరమైతే కేబినేట్ హోదాలో సలహాదారుగా నియమిస్తాం

## కెకెను కలిసిన సిఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,జూలై4 (ప్రజా మంటలు): కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కే. కేశవరావుకు తగు విధంగా గౌరవం ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కెకె గురువారం రాజ్యసభకు రాజీనామా చేశారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కేకే ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరిగి సొంతగూటికి చేరిన కేకేతో భేటీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేకే కు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా క్యాబినేట్ రాంక్ ఇస్తామని తెలిపారు. తెలంగాణాలో ఒక పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు పక్కా ఉంటుందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని, రెండోసారి కూడా ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని అన్నారు. మూసీ అభివృద్ధి పై దృష్టి పెట్టామని.. ఈ ప్రాజెక్టు తన పేరు పై రికార్డుగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు . మూసి అభివృద్ధి, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యవహారంలో తప్పులకు ఆస్కారం ఇవ్వనని.. రూల్స్ ప్రకారమే ముందుకు పోతానని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కె.కేశవరావు సేవలను పార్టీ వినియోగించుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేయడంపై సీఎం స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి ఏది మంచిదో అదే నిర్ణయం కేకే తీసుకున్నారన్నారు. తాను కాంగ్రెస్ మనిషినని, కాంగ్రెస్ తన సొంత ఇల్లు అని ఈ సందర్భంగా కేకే వ్యాఖ్యానించారు. ఆ పార్టీ ఎంపీలతోనే తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణలో ప్రస్తుతం పాలన ప్రజాస్వామ్య బద్ధంగా ఉందన్నారు. ఆరు నెలల్లో ఎవరినీ అంచనా వేయలేమన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న వారు ఫ్యామిలీ పబ్లిసిటీ చేశారని విమర్శించారు. భారాస రాజ్యసభ సభ్యుడిగా ఉన్నందునే నైతిక విలువలతో రాజీనామా చేసినట్టు చెప్పారు. రాజ్యసభ ఛైర్మన్‌కు కూడా ఇదే విషయం చెప్పానని తెలిపారు.

## తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు

## నెల్లూరు, కడప లే అవుట్ల అనుమతుల్లో ఎఅవకతవకలు

## మీడియా సమావేశంలో మంత్రి నారాయణ

అమరావతి,జూలై4 (ప్రజా మంటలు): తణుకు టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నారాయణ అన్నారు. సచివాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'నెల్లూరు, కడప లే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. వాటిపై కమిటీలు వేశాం. ఆ నివేదికల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. తణుకులో టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయి. రూ.36 కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700 కోట్లకు పైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చింది. దానిపై పూర్తిగా చర్చించిన తర్వాత వివరాలు వెల్లడిస్తాం. ఆ బాండ్లు తీసుకున్న వారి తప్పులేదు. అమ్మిన వారిదే తప్పు. అర్బన్ అథారిటీ కడుతున్న ఇళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. సీఎం చంద్రబాబుతో చర్చించిన తర్వాత వాటిపై ముందుకెళ్తాం. గత ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సిన నిధులను దారి మళ్లించింది. తెదేపా అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ బ్యాంక్ నుంచి రూ.5,300 కోట్లు తీసుకొచ్చాం. ఆ మొత్తం 2019 ఫిబ్రవరిలో మంజూరైంది. గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో వైకాపా ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లే ఖర్చు చేసింది. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉండేవి. ఆ ప్రాజెక్టు గడువు పెంచమని లేఖ రాశాం. అమృత్-1, అమృత్-2 తాగునీటి ప్రాజెక్టుల నిధులు కూడా వినియోగించలేదు. 15వ ÷నాన్స్ కమిషన్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లకు పైగా వస్తే దానికి మ్యాచింగ్ చేయలేదు. బిల్లులు సరిగా అప్‌లోడ్ చేయక రూ.1150 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. 9 లక్షల టిడ్కో ఇళ్లను అభివృద్ధి చేస్తే వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదు' అని మంత్రి నారాయణ తెలిపారు.

# పేదల అభ్యున్నతే లక్షంగా పని చేస్తున్నాం

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

## శ్రీలంక జర్నలిస్టులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. శ్రీలంక దేశానికి చెందిన మీడియా నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం సచివాలయంలో రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డాక్టర్ ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తున్న మీడియా మేనేజ్‌మెంట్‌పై రెండు వారాల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రతినిధి బృందం తెలంగాణలో ఉంది. ప్రతినిధి బృందం పర్యటనను భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసింది. బృందానికి స్వాగతం పలికిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు ఘనమైన సాంస్కృతిక చరిత్ర, సహజ వనరులు ఉన్నాయని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీల రంగంలోనూ రాష్ట్రం ముందంజలో ఉందని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రం లో తమ ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమానికి అంత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నామని, పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను మంత్రి గారు వారికి వివరించారు. జర్నలిస్టులతో మాట్లాడిన ఆయన తెలంగాణలో వారు పర్యటించిన ప్రదేశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విదేశాల నుంచి జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థను ఆయన అభినందించారు. డైరెక్టర్ జనరల్ ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీ శశాంక్ గోయెల్ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి మీడియాలో సాంకేతిక రంగంలో కొత్త పరిణామాలు, ఈ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల వల్ల ఎదురవుతున్న సవాళ్లపై సందర్శకులకు శిక్షణ ఇచ్చామన్నారు. శ్రీలంకకు చెందిన జర్నలిస్టులు తమకు లభించిన సాదర స్వాగతం, ఆతిథ్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు. శిక్షణా కార్యక్రమం ద్వారా తాము ఎంతో ప్రయోజనం పొందామని చెప్పారు. ఇది తమకు గొప్ప అనుభవం అని చెప్పారు. ఈ సమావేశంలో సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**వరద ముప్పు నుంచి వరంగల్ నగరానికి విముక్తి**

**యుద్ధ ప్రతిపాదికన అభివృద్ధి పనులు**

**వీలైనంత త్వరగా 2050 మాస్టర్ ప్లాన్**

**కాళోజీ జయంతికి కళాక్షేత్రం సిద్ధం చేయాలి**

**సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి**

**నిర్దేశిరచిన గడువులోగా పనులు చేయాల్సిందే**

**వరంగల్ అభివృద్ధిపై మంత్రి పొంగులేటి సమీక్ష**



హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సుధీర్ఘంగా ఆరు గంటలపాటు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్ మెంట్, వరంగల్ మాస్టర్ ఎ÷-లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కుడా మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్ల్యుఎంసి పరిధిలో రిటైనింగ్ వాల్ ల నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు, నర్సంపేట్ మెడికల్ కాలేజీ తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ అతి పెద్ద నగరమని ఈ నగరాన్ని, హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలకు అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ఎ÷-లాన్ ను తయారు చేయాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఈ మాస్టర్ ఎ÷-లాన్ లో ఫార్మా సిటి, ఐటిధ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకో టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం, ఖమ్మం-వరంగల్ రహదారిలో, కరీంనగర్-వరంగల్ రహదారిలో డంపింగ్ యార్డుల ఏర్పాటు వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ఎ÷-లాన్ ను వీలైనంత త్వరగా తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన గడువులోగా పనులు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, అలాగే ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన కాళోజీ జన్మదిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తారని అప్పటివరకు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. నర్సంపేటలోని మెడికల్ కాలేజీ కార్యకలాపాలు ఈ ఏడాది నుంచి ప్రారంభించడానికి ఉన్న సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు ని ఆదేశించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాజీపేట్ అయోధ్యాపురం ఆర్ఓబీ నిర్మాణ పనుల ఆలస్యంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏండ్లు గడిచినా ఇంకా డ్రాయింగ్ ల దగ్గరే ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వరంగల్ నగరం వరద ముప్పుకి గురి కాకుండా, వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాలాలను విస్తరించాలని ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బలోపేతం చేయాలని ఇందుకు అవసరమైన సిబ్బందిని రెవెన్యూ శాఖ నుండి సమకూరుస్తామని తెలిపారు. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురి కావడం వల్లే తరచూ వరంగల్ నగరం వరద ముప్పుకు గురవుతుందన్నారు. ఈ నాలాలు అక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని, ఈ నాలాలను ఆక్రమించుకుని అక్కడ నివాసం ఉంటున్న వారిని తక్షణమే మరో ప్రాంతానికి తరలించాలని ఈ సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి పేదప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని అన్నారు. కొత్తగా నాలాలు అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ లో గతంలో కంటే వసతులను మెరుగుపరచాలను వైద్య అధికారులను సూచించారు.

ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె.నాగరాజు, శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు, రోడ్లు ,భవనాల శాఖ కార్యదర్శి హరిచందన , సీడీఎంఎ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు అధికారులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ సమస్యలపై అసెంబ్లీ వేదికగా పోరు

## బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ వెల్లడి

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. ఏ పార్టీ, ఏ సంఘం, ఎవరి మద్దతు లేకుండా.. సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటం గొప్ప పోరాటం. మోతీలాల్ అనే నిరుద్యోగి 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. యూనివర్సిటీల్లో ఆందోళనలు చేశారు. జిల్లాల్లో ర్యాలీలు నిరసనలు చేపట్టారు. నిరుద్యోగుల తెగువకు, తెగింపునకు, వారి పోరాట పటిమకు హ్యాట్సాఫ్ చెబుతున్నాని బాల్క సుమన్ పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగడుతాం. ఈ ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. నిరుద్యగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా వెంటబడుతాం అని హెచ్చరిస్తున్నాం. నిరుద్యోగుల ఆందోళనల్లో ముందున్న ఆకునూరి మురళి, కోదండరాం ఎక్కడున్నారని నిరుద్యోగులే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. మీకు ఉద్యోగాలు వచ్చాయని రేవంత్‌ను ప్రశ్నించడం లేదా..? అని బాల్క సుమన్ నిలదీశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో ఒక లక్షా 88 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రయివేటు రంగంలో కూడా 24 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో కలిపి మొత్తం 26 లక్షల ఉద్యోగాల కల్పన కేసీర్ నాయకత్వంలో జరిగింది. టీఎస్‌పీఎస్సీలో కొద్ది మంది వల్ల తప్పులు జరిగి ఉండొచ్చు. కోర్టు కేసుల కారణంగా అనుకున్నంత వేగంగా సకాలంలో ఉద్యోగాల భర్తీ జరగకపోవచ్చు. చేసినంత వరకు చిత్తశుద్ధితో ఉద్యోగాల భర్తీ చేశాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే వారి ఉసురు తగులతది రేవంత్ రెడ్డికి. క్షేత్రస్థాయిలో నిరుద్యోగుల పోరాటాలకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగివస్తదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. ఈ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని బాల్క సుమన్ భరోసానిచ్చారు.

## హిందువులను కించపరిచన రాహుల్

## ఉద్రిక్తంగ ఆమారిన బిజెవైఎం శవయాత్ర

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా పార్లమెంటులో వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం చేపట్టిన ఆందోళనతో నాంపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి రాహుల్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో దిష్టిబొమ్మ దహనానికి యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆందోళనకారులపై లాఠీలు ఝుళిపించారు. రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. బీజేపీ ఆఫీసు వద్ద నుంచి గాంధీభవన్ వైపు పరుగులు తీస్తున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పలువురు ఆందోళనకారులను అరెస్ట్ చేసి వారిని గోశామహల్ స్టేడియానికి తరలించారు.

# విభజన సమస్యలు పరిష్కారం కావాల్సిందే

## ఇద్దరు సిఎంల మధ్య చర్చలు స్వాగతిస్తున్నా

## మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): విభజన సమస్యలు పరిష్కరించాలని తానూ కోరుకుంటున్నట్లు బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఈనెల 6న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేయడం సంతోషకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్డీయే కూటమిలో చంద్రబాబు కీలకమైన వ్యక్తిగా మారారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఇద్దరు సీఎంలు ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి కోరారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహచరులు కాబట్టి ఈ సమావేశంలో విభజన అంశాలు కొలిక్కి వస్తాయని అందరూ అనుకుంటున్నారు. సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..' ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి 10సంవత్సరాలైంది. అయినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రం విడిపోయిన సమయంలో తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఏడు మండలాలను కలపకపోతే సీఎంగా బాధ్యతలు తీసుకోనని ప్రధాని మోడీకి అప్పట్లో చంద్రబాబు చెప్పారు. ఇప్పుడయినా మా మండలాలను మాకు ఇవ్వాలి. కృష్ణా, గోదావరి నదులపై కూడా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఇరురాష్ట్రాలకు చెందిన ఆస్తుల పంపిణీ అంశం పరిష్కరించాలని కోరుతున్నా. హైదరాబాద్ చుట్టుపక్కల చాలా విలువైన ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయి. వాటిని తెలంగాణ ప్రజలు కాపాడుకోవాలి. మేము విజయవాడలో గుంట జాగా అడుగుతున్నామా, తిరుపతిలో వాటా ఇవ్వమంటున్నామా?. తెలంగాణ, ఏపీ ప్రజల మధ్య మళ్లీ విభేదాలు లేకుండా ఈనెల 6న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం నిర్వహించాలి' అని అన్నారు.

## సింగరేణిని ప్రేవేటీకరిస్తే ఊరుకోం

## ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో ఆందోళన

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు): గోదావరిఖని సింగరేణి జిఎం. కార్యాలయం ఎదుట ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్మికులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, అర్జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం తదితరులు పాల్గొన్నారు. 100 ఏళ్ల చరిత్ర ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక మరియు సింగరేణి ప్రాంత అభివృద్ధి వ్యతిరేక చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ కు బొగ్గు బ్లాకుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఓఓఆఖీ-2015 చట్టానికి 13 మంది బీఆర్ఎస్ ఎం.పీ లు మద్దతు తెలిపి ప్రయివేటీకరణను ప్రోత్సహించారని ధర్మపురి అన్నారు.

## బండ్లను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ నిరసనలు

జోగులాంబగద్వాల,జూలై4 (ప్రజా మంటలు):
గద్వాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళుతున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత అభిమానులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ ఆందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లగుంట ప్రాంతంలో సరితా తిరుపతయ్య అభిమాని ప్రసాద్ (25) ఏకంగా సెల్ టవర్ ఎక్కి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే టవర్ పైనుంచి దూకేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రసాద్‌కు నచ్చజెప్పి కిందకు దింపే ప్రయత్నం చేస్తున్నారు.

# గ్రూప్-1 మెయిన్స్‌పై కొనసాగుతున్న ఆందోళనలు

### 5న టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపు

హైదరాబాద్,జూలై4 (ప్రజా మంటలు):
గ్రూప్–1 మెయిన్స్‌పై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ప్రధాన పరీక్షకు 1:100 ప్రాతిపదికన ఎంపికచేయాలని ఉద్యోగార్థులు గతకొన్నిరోజులుగా డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో గ్రూప్–1 మెయిన్స్‌పై టీజీపీఎస్సీ స్పష్టతనిచ్చింది. మెయిన్స్‌కు 1:50 నిష్పత్తిలోనే అభ్యర్థులను ఎంపిక చేస్తామని తేల్చిచెప్పింది. పరీక్షకు సిద్ధమవుతున్నది. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు తమ పోరాటాలను ఉధృతం చేస్తున్నారు. రోడ్డెక్కి ధర్నాలు, ఆందోళనలు, నిరాహారదీక్షలు చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడంతో ఈ నెల 5న టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వేలాది సంఖ్యలో పాల్గొనేందుకు సన్నాహాలు చేస్తున్నారు. డిమాండ్లు నెరవేర్చేందుకు గురువారం వరకు గడువని అల్టిమేటం జారీచేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే నిరుద్యోగుల ధర్నా తప్పదని హెచ్చరిస్తున్నారు. ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్, గ్రూప్–1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి అమలు, గ్రూప్ 2, 3, డీఎస్సీలో పోస్టుల పెంపు వంటి డిమాండ్లపై ప్రభుత్వం దిగిరావాలని డిమాండ్ చేస్తున్నారు. 'హలో నిరుద్యోగి.. చలో టీజీపీఎస్సీ ముట్టడి'కి బీఆర్ఎస్‌తోపాటు ఇతర రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి.గ్రూప్–1 కొత్త నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 19న టీజీపీఎస్సీ విడుదల చేసింది. 563 పోస్టులతో గ్రూప్–1 కొత్త నోటిఫికేషన్‌ను ప్రకటించింది. ఈ పోస్టులకు జూన్ 9న పిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. త్వరలోనే ఈ ఫలితాలు వెలువనున్నాయి. ఇక అక్టోబర్ 21 నుంచి 27 వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. ఇందులో మొత్తం 7 పేపర్లు ఉండనున్నాయి. ఇంగ్లిష్ క్వాలిఫయింగ్ పేపర్ కావడంతో పదో తరగతి స్టాండర్డ్‌లో నిర్వహించనున్నారు. ఈ మార్కులను మెయిన్స్ మొత్తం మార్కులలో కలుపరు. గ్రూప్–1 మెయిన్స్ లో ఆరు పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్ ను 3 గంటల వ్యవధిలో 150 మార్కులకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు

## వైసీపీ నేతల సమావేశంలో పరస్పర విమర్శలు

### పార్టీ ఓటమికి మీరంటే మీరు అంటూ ఆరోపణలు

విశాఖపట్టణం,జూలై4 (ప్రజా మంటలు):
విశాఖలో జరిగిన వైసీపీ నేతల సమావేశం ఆరోపణలు, ప్రత్యారోపణల తో రసాభాసగా మారింది. ఎన్నికల్లో పార్టీ ఘోర ఓటమికి కారణం మీరంటే మీరంటూ... ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. 40 శాతం ఓట్లు పార్టీకి పడినా నేతల నిర్వాకం వల్ల ఓడిపోయామని కేడర్ ఆవేదన వ్యక్తం చేసింది. నేతల తీరు మారకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బహిరంగానే హెచ్చరికలు చేసింది. మరోవైపు వైసీపీ నేతలంతా గ్రూపులుగా విడిపోయి మరీ ఒకరిపై మరొకరు పరస్పర విమర్శలు చేసుకున్నారు. గుడివాడ అమర్ నాథ్ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విశాఖ వైసీపీ చీలిపోయింది. విశాఖ జిల్లా పార్టీ పగ్గాలను గుడివాడ అమర్‌నాథ్‌కి అప్పగించాలని ఓ వర్గం డిమాండ్ చేసింది. ఎండాడ వైసీపీ కార్యాలయంలో ఎన్నికల్లో ఓటమి తర్వాత నేతలు తొలిసారిగా సమావేశమయ్యారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తదితరులు డుమ్మా కొట్టారు.

# ఎన్నికల్లో ప్రజలే గెలిచారు

### వారి కోసమే ఈ ఎన్నికలు జరిగాయి : వంగవీటి రాధా

విజయవాడ,జూలై4 (ప్రజా మంటలు):
ఏపీలో ఎన్నికల ఫలితాలపై వంగవీటి రాధాకృష్ణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికలు పదవుల కోసం జరగలేదని.. ప్రజల కోసం జరిగాయని అన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని పేర్కొన్నారు. తన తండ్రి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా విజయవాడ బందర్ రోడ్డులో ఆయన విగ్రహానికి వంగవీటి రాధా నివాళులు అర్పించారు. అనంతరం వంగవీటి రాధా మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వాలు ప్రాముఖ్యత ఇవ్వాలని సూచించారు. ప్రజలను పట్టించుకోకపోతే నాయకులకు ఎలా బుద్ధి చెబుతారో ఈ ఎన్నికల్లో చూశామని వ్యాఖ్యానించారు. అందరం కష్టపడి పనిచేసేది, చేసింది ప్రజల క్షేమం కోసమే అని తెలిపారు. ఈ ఎన్నికలు బేరసారాల కోసమో, పదవుల కోసమే జరిగినవి కావని తెలిపారు. ప్రజల కోసం జరిగిన ఎన్నికలు అని పేర్కొన్నారు. అందుకే ఈ ఎన్నికల్లో ప్రజలే గెలిచారని స్పష్టం చేశారు. ప్రతి సామాన్యుడికి న్యాయం జరగాలన్నదే తన తండ్రి రంగా ఆశయమని తెలిపారు. రంగా ఆశయ సాధనకు అందరం కలిసి పనిచేస్తామన్నారు.

## ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

### మోగల్లు నుంచి సిపిఎం భారీ బైక్ ర్యాలీ

భీమవరం,జూలై4 (ప్రజా మంటలు):
స్వాతంత్ర్య సమరయోధుడు, మన్య విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్ట్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి స్వగ్రామం మోగల్లు నుంచి భారీ బైక్ ర్యాలీని చేపట్టారు. అంతకుముందు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు బి బలరాం, మంతెన సీతారాం, ప్రత్యేక హోదా సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భీమవరం అల్లూరి స్మృతివనం వద్ద మన్యం విప్లవవీరుడు అల్లూరి సీతారామరాజుకు వి.శ్రీనివాస్, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి కన్వీనర్ చలసాని శ్రీనివాస్ గురువారం నివాళులు అర్పించారు. తొలుతగా అల్లూరి సీతారామరాజు విగ్రహ పాదాలపై పువ్వులు వేసి స్మరించుకున్నారు. అనంతరం 127వ జయంతి మహోత్సవం వేడుకలు పాల్గొన్నారు.

# పదవి పూర్తయినా ప్రజా క్షేత్రంలో ప్రజలకు అండగా నిలవాలి

### ఎంపీటీసీల వీడ్కోలు సమావేశంలో- మంత్రి పొన్నం ప్రభాకర్





భీమదేవరపల్లి జూలై 04 (ప్రజామంటలు) : మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక సభ్యుల (ఎంపీటీసీల) ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఎంపిపి జక్కుల అనితా రమేష్ యాదవ్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంత్రి పొన్నం వైస్ ఎంపిపి మాడుగుల ఎజ్రా, జడ్పీటిసి వంగ రవీందర్ తో పాటు మండల ఎంపిటిసిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలోనే ఉండి ప్రజల వైపు ఉండాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మంత్రి మొక్కలు నాటారు. అనంతరం మండల ప్రజా పరిషత్ సభ్యుల బాధ్యతలను 5 సంవత్సరాల కాలపరిమితి పూర్తి చేసుకున్న వారికి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో గెలవడానికి పార్టీల పరంగా ఎన్నికలు జరుగుతాయని, గెలిచిన తరువాత పార్టీల కతీతంగా నడుచుకోవాలని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలనారు. పదవి పూర్తయినప్పటికిని ప్రజల పక్షాన పోరాటం చేయాలని, అప్పుడే ప్రజలు గుర్తిస్తారని అన్నారు. సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటిసిలు లేకపోయినా, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో వైఎస్ఆర్



పాదయాత్ర చేపట్టిన సందర్భంలో ఇది మెట్ట భూమి, నా గుండె వరద కాలువ అని కొట్టుకుంటుందని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆకాంక్ష అయిన గౌరవెల్లి ప్రాజెక్ట్ పై అనేక సమీక్షలు జరుపుతున్నా అని అన్నారు. హుస్నాబాద్ లో జాబ్ మేళాకి 8000 మంది వచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్యా ,వైద్యంపై ప్రాధాన్యత కల్పిస్తున్నాదని ఉన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్, జడ్పిటిసి వంగ రవీందర్, వైస్ ఎంపీపీ మాడుగుల ఎజ్రా, ఎంపీటీసీలు, మండల ప్రత్యేక అధికారి డి ఆర్ డి ఏ అదనపు అధికారి శ్రీనివాస్, ఆర్డిఓ వెంకటేష్ తాహసిల్దార్ ప్రవీణ్ కుమార్ , కాజీపేట ఏసీపీ తిరుమల్,, సిఐ ప్రవీణ్ కుమార్, డి ఈ గా ప్రమోషన్ పొంది బదిలీ అయినా ఏఈ సంతోష్ కుమార్,పలువురు ఉన్నతాధికారులు, మాజీ సర్పంచులు,, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తకొండ ఎంపీటీసీ కి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

భీమదేవరపల్లి జూలై 04 (ప్రజామంటలు) :కొత్తకొండ ఎంపీటీసీ యాటపోలు రాజమణి శ్రీనివాస్ కు గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. గురువారం మండలంలోని కొత్తకొండ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ కార్యదర్శి వేణు రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఎంపీటీసీ గత ఐదు సంవత్స రాల కాలం గురువారంతో ముగియడంతో గ్రామస్తులు ఎంపీటీసీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎంపీటీసీ భార్యాభర్తలను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, మాడిశెట్టి కుమారస్వామి, మాజీ సర్పంచ్ దూడల ప్రమీల సంపత్, మాజీ ఉప సర్పంచ్ సిద్ధమల్ల కృష్ణ, సిద్ధ సిద్ధమల్ల వెంకటేష్ పూదరి రవీందర్ ,అచూరి సదానందం ,కొంగుండ సమ్మయ్య, బుర్ర సమ్మయ్య ,కొక్కరకొండ రాజు , గుగులోతు లక్ష్మణ్ నాయక్ కోతి రవీందర్ ,బుర్ర రంజిత్, గొల్లపల్లి రాజు, అనంతుల కృష్ణ, తదితరులు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో 'హలో మాదిగ చలో ఈదుమూడి' కరపత్రాల ఆవిష్కరణ

గొల్లపల్లి జులై 04 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మాదిగ రిజర్వేషన్ రాజకీయ మహాజన పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు బిఎన్ రమేష్ కుమార్ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ ఏబిసిడి రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై జూలై 7న మాదిగల పుణ్యక్షేత్రం ప్రకాశం జిల్లా మండలం నాగులుప్పులపాడు గ్రామం ఈదుమూడి జరగబోయే మాదిగల మహా జాతరను విజయవంతం చేయుట కొరకు ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాల సందర్భంగా గొల్లపల్లి మండల అధ్యక్షుడు చెవులమద్ది సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో గొల్లపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చెవులమద్ది శ్రీనివాస్ మాదిగ ముఖ్య అతిథిగా విచ్చేసి హలో మాదిగ చలో ఈదుముడి కరపత్రం విడుదల చేశారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చెవులమద్ది శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ.... 1994 మాదిగల హక్కుల గురించి అలుపెరుగని పోరాటంతో ఇప్పటివరకు అన్ని ప్రభుత్వాలైన మాదిగల చిరకాల కోరిక అయినా ఎ,బి,సి,డి వర్గీకరణ కోసం ఎందరో మాదిగలు అశ్రులు భాషసినా మాదిగలు వర్గీకరణ కోసం ఇప్పటిదాకా నిరంతరం ఉద్యమం చేస్తున్న నాయకులైన అంతిమ లక్ష్యం వర్గీకరణ బిజెపి ప్రభుత్వం 2014లో మేము అధికారంలోకి వచ్చిన 100 రోజులలో వర్గీకరణ చేస్తామని మాట తప్పి మళ్లీ మూడోసారి కూడ అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఇప్పటికైనా పార్లమెంట్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నక్క వినేశ్, చెవులమద్ది గంగాధర్, చెవులమద్ది రాజయ్య, చెవులమద్ది పోచయ్య, నక్క గంగయ్య, గంగమల్లు, రమేష్, పోచయ్య ఆశయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల తెలుగు అధ్యాపకునికి డాక్టరేట్..



జగిత్యాల జులై 4( ప్రజా మంటలు )
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తున్న రాపర్తి శ్రీనివాస్ కి సిద్దిపేట జిల్లాలో ప్రముఖ తత్వ కవిగా అభినవ వేమన గా కొనియాడబడిన కవి వరకవిసిద్ధప్ప వారి రచనలపై " వరకవిసిద్ధప్ప సాహిత్యానుశీలన "అనే అంశంపై పరిశోధనా వ్యాసం సమర్పించినందుకుగాను ఉస్మానియా విశ్వవిద్యాలయం (ఓరియంటల్ లాంగ్వేజెస్) పీ .హెచ్ డీ ని ప్రకటించడం జరిగింది. వీరికి డాక్టరేట్ రావడం పట్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై సత్యనారాయణ హర్షం వ్యక్తం చేసారు. ఈ జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రాంతీయుడైన వీరికి ఈ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న సమయంలో పిహెచ్ డీ రావడం కళాశాల కు గర్వకారణ మని కొని యాడారు కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర బృందం అభినందనలుతెలిపారు.

## జగిత్యాల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ గా ఆరిఫ్ అలీ ఖాన్



జగిత్యాల జూలై 04 (ప్రజా మంటలు):
ఉమ్మడి జిల్లాలో 10 మంది సీఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ ఐజి జి సుధీర్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఆరిఫ్‌అలీ ఖాన్ ను జగిత్యాలలో నియమించి ఇక్కడ పనిచేస్తున్న కదిర నాగేశ్వరరావును మల్టీ జోన్ –1 ఐజి వద్ద రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఆరిఫ్ అలీ ఖాన్ జగిత్యాల రూరల్ సీఐగా పనిచేశారు.

## తాటిచెట్టు పై నుండి పడి మృతి చెందిన గౌడన్నకు ఆర్థిక సహాయం



జగిత్యాల జులై 04 (ప్రజామంటలు): మెట్ పెల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో జుంగుల గంగాధర్ గౌడ్ (52) తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందిన విషయం తెలిసిన జగిత్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ లైబ్రరీ చైర్మన్ డాక్టర్ గొల్లపెల్లి చంద్రశేఖర్ గౌడ్ వారి కుటుంబానికి 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఏ అవసరమున్న నేను ఉన్నానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చెట్లపెల్లి సత్యనారాయణ గౌడ్, మెట్ పెల్లి గౌడ సంఘం మండల అధ్యక్షులు జంగుల మారుతి గౌడ్, కోరుట్ల గౌడ సంఘం మండల అధ్యక్షులు బొల్లెపెల్లి శ్రీనివాస్ గౌడ్, వెల్లుల్ల గౌడ సంఘం సభ్యులు జుంగుల రవి గౌడ్, స్వామి గౌడ్, నరేందర్ గౌడ్, నర్సయ్య గౌడ్, దశ గౌడ్, సాగర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే

### పెంపుడు కుక్కలకు ఆంటీ రేబిస్ టీకాలు వేయించుకొండి

గొల్లపల్లి జూలై 04 (ప్రజామంటలు):
గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా మండల ప్రాథమిక పశు వైద్యాధికారి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ.... జులై 6వ శనివారం ఉదయం 9 గంటల నుండి గొల్లపల్లి ప్రాథమిక పశువైద్య కేంద్రం లో కుక్కలకి ఉచిత ఆంటీ రాబిస్ టీకాలు వేయనున్నారు. జంతువులు అంటే ఇష్టపడని వారు ఉండరు, వాటితో మానవులకి విడదీయలేని అనుబంధం ఏర్పడింది. పాలు, మాంసం, రక్షణ కోసం మానవుడు వాటిపై ఆధారపడుతున్నాడు. అయితే డాగ్స్ నుండి రేబిస్ వ్యాధి, గోజాతి గేదె జాతి పశువుల నుండి బ్రుసెల్లా, ఆంథ్రక్స్ లాంటి వ్యాధులు, కోళ్ళ నుండి బర్డ్ ఫ్లూ లాంటి చాలా రకాల వ్యాధులు పశువుల నుండి మనుషులకు సంక్రమించే అవకాశం ఉంది. ముఖ్యంగా పెంపుడు జంతువుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది, వాటికీ సకాలంలో టీకాలు వేయించడం వల్ల వాటినుండి వ్యాధి సంక్రమనాన్ని నిరోదించ వచ్చు. ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే ని పురస్కరించుకొని పెంపుడు కుక్కలకు ఆంటీ రేబిస్ టీకాలు వేయడం జరుగుతుంది. జూలై 6న మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న మీ, మీ డాగ్స్ కు గొల్లపల్లి వెటరినరీ హాస్పిటల్ దగ్గర ఆంటీ రేబిస్ టీకాలు వేయనున్నట్లు ప్రాథమిక పశువైద్యాధికారి డాక్టర్ రవీందర్ ఓ ప్రకటనలు తెలిపారు.

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోండి

### - రాహుల్‌కు కేటీఆర్ వినతి



హైదరాబాద్ (ప్రజా మంటలు):
రాజ్యాంగం గురించి పదేపదే మాట్లాడి రాహుల్ గాంధీ రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టడంలో విఫలమయ్యారని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాజ్యాంగంలోని పదవ షెడ్యూల్ కి కట్టుబడి ఉన్నామని చెప్తున్న రాహుల్ గాంధీ, ఒకవైపు ఇతర పార్టీలలో గెలిచిన వారిని కాంగ్రెస్లో చేర్చుకుంటూ రాజ్యాంగ స్ఫూర్తిని తుంగలో తొక్కుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను తాము ఇచ్చిన న్యాయపత్ర ( మేనిఫెస్టోకి) విరుద్ధంగా పార్టీలో చేర్చుకుంటూనే, ఫిరాయింపులను అరికడతామంటూ చెబుతున్న రాహుల్ గాంధీ మాటల్ని దేశం ఎలా నమ్ముతుందని కేటీఆర్ అన్నారు. రాహుల్ గాంధీకి తాము హామీ ఇచ్చిన పార్టీల ఫిరాయింపులను నిరోధిస్తాం అన్న మానిఫెస్టో అంశం పైన చిత్తశుద్ధి ఉంటే కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేల చేత రాజీనామా చేయించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత బిఆర్ఎస్ ఎంపీ కేశవరావు రాజీనామా చేయడాన్ని స్వాగతించిన కేటీఆర్, కాంగ్రెస్ పార్టీలో చేరిన అరడజన్ మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల సంగతి ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫాంలో పైన పోటీ చేసిన అంశాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. వీటన్నిటి పైన మౌనంగా ఉంటున్న రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ స్ఫూర్తి అమలుపైన రాహుల్ చిత్తశుద్ధిని కేటీఆర్ ప్రశ్నించారు.

## భారాస ఓటమి దేశ రైతాంగాన్ని నిరూత్సాహపరిచింది



### - కార్యకర్తలు, నాయకులతో సమావేశంలో కేసీఆర్
### - అధైర్యపడొద్దని భరోసా

హైదరాబాద్ (ప్రజా మంటలు):
ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్రవంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు.అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ అబ్‌కీ బార్ కిసాన్ సర్కార్' నినాదంతో దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని బీఆర్ఎస్‌తో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారన్నారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమితో రైతు రాజ్యాన్ని అందించగల దమ్మున్న కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. నల్ల చట్టాలను తెచ్చి తమ జీవితాలను, తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు. రైతుల మీద లాఠీఛార్జీ, కాల్పులు జరిపి 700 మంది రైతుల మరణానికి నాటి బీజేపీ సర్కార్ కారణమైందన్నారు.దేశ రైతాంగ బాధలను తీర్చేందుకు నడుం కట్టిన బీఆర్ఎస్ కిసాన్ సర్కార్ నినాదంతో మహారాష్ట్ర నుంచి ఒక లైన్ తీసుకొని ముందుకు సాగిందని కేసీఆర్ వివరించారు. ఈ క్రమంలో మహారాష్ట్ర ప్రజల నుంచి అపూర్వస్పందన కానవచ్చిందన్నారు. తెలంగాణతో పాటు దేశ రైతాంగ ప్రగతికోసం బయలుదేరిన నేపథ్యంలో తెలంగాణ ప్రజల నిర్ణయం ఇతర రాష్ట్రాల రైతాంగాన్ని నిరుత్సాహపరిచిందని తెలిపారు. అయినా, ఏమాత్రం అధైర్యపడొద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజలదే అంతిమ నిర్ణయమని స్పష్టం చేశారు. 'ప్రజాస్వామ్యంలో అధికారం శాశ్వతం కాదు. ప్రతిపక్ష పాత్రకూడా శాశ్వతం కాదు. మనకు ప్రజాతీర్పే శిరోధార్యం. వారు ఎలాంటి పాత్రను అప్పగిస్తే దాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. అధికారం కోల్పోయామని బాధపడడం సరియైన రాజకీయ నాయకుని లక్షణం కాదు. ప్రజాసంక్షేమం కోసం కొనసాగే నిరంతర ప్రక్రియనే రాజకీయం. దానికి గెలుపు ఓటములతో సంబంధం ఉండదు. ప్రజల్లో కలిసివుంటూ వారి సమస్యలమీద నిరంతరం పోరాడుతూ వారి అభిమానాన్ని సాధించాలి' అని కేసీఆర్ పునరుద్ఘటించారు.

## నుంచి మోడీ రష్యా పర్యటన

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
ప్రధాని నరేంద్ర మోదీ రష్యా పర్యటన ఖరారైంది. ఈ నెల 8-10వ తేదీల్లో ఆయన రష్యాతో పాటు ఆస్ట్రియాలో అధికారిక పర్యటన చేపట్టనున్నట్లు భారత విదేశాంగశాఖ ప్రకటించింది. గత అయిదేళ్లలో ప్రధాని మోదీకి రష్యా పర్యటన ఇది తొలిసారి కావడం గమనార్హం. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర తర్వాత మాస్కోను సందర్శించనుండటం ఇదే మొదటిసారి. అదేవిధంగా.. భారత ప్రధాని ఆస్ట్రియాకు వెళ్లడం 41 ఏళ్లలో ఇదే ప్రథమం. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ నెల 8, 9వ తేదీల్లో ఆ దేశంలో పర్యటించనున్నారు. 22వ భారత్- రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటారు. ఇరుదేశాల మధ్య సంబంధాలను నేతలిద్దరూ సమీక్షిస్తారు. ప్రాంతీయ, ప్రపంచ అంశాలపై చర్చలు జరుపుతారు. అనంతరం ఆస్ట్రియాను సందర్శించనున్నారు. స్థానిక నేతలతో సమావేశమవుతారు. అక్కడి వ్యాపార ప్రముఖులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. మాస్కో, వియన్నాల్లోని ప్రవాస భారతీయులతోనూ సంభాషిస్తారు' అని విదేశాంగశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ప్రధాని మోదీ ఇంతకు మునుపు 2019లో రష్యాలో జరిగిన ఆర్థిక సదస్సుకు హాజరయ్యారు. వ్యూహాత్మక భాగస్వామ్యంలో భాగంగా ఇప్పటివరకు రష్యా, భారత్‌ల నడుమ 21 సార్లు వార్షిక భేటీలు జరిగాయి. చివరిసారిగా 2021 డిసెంబరులో దిల్లీ వేదికగా పుతిన్ ఈ చర్చల్లో పాల్గొన్నారు. మూడేళ్ల విరామం అనంతరం 22వ వార్షిక సమావేశం జరగనుంది. ఈ క్రమంలోనే ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించే విషయాన్ని కూడా పుతిన్‌తో మోదీ చర్చించే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నారు.

## రాజ్యాంగ ఉల్లంఘనలో మోడీకి సాటిలేదు

### - తిరిగి కాంగ్రెస్‌పై ఆరోపణలు దారుణం
### - సభను తప్పదోవ పట్టించేలా మోడీ వ్యాఖ్యలు
### - స్పీకర్‌కు లేఖ రాసిన కాంగ్రెస్ నేత మాణిగం ఠాకూర్

న్యూఢిలీ (ప్రజా మంటలు):



రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న మోడీ ప్రభుత్వం ..రాజ్యాంగానికి అతిపెద్ద వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీయేనని మోడీ చేస్తున్న ఆరోపణలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రజల్ని తప్పుదోవ పట్టించేందుకు కల్లబొల్లిమాటలు చెబుతోందని ప్రధాని మోదీ విమర్శించిన నేపథ్యంలో.. కాంగ్రెస్ పార్టీ లేఖాస్త్రం సంధించింది. మోదీ, భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ సత్యదూరమైన ప్రకటనలు చేస్తూ సభను తప్పుదోవ పట్టించారని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ సీనియర్ నేత మాణికం ఠాగూర్ లేఖ రాశారు. రాజ్యాంగంలోని 115(1) నిబంధన ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిబంధనల ప్రకారం ఎవరైనా ఎంపీ సభలో అసత్య ప్రకటనలు చేస్తే.. సభాముఖంగా వాటిని తూర్పారబెట్టాలని ఎవరైనా సభ్యులు భావించినప్పుడు ఈ అంశాన్ని లేవనెత్తక ముందే సభాపతికి లేఖ రాయాల్సి ఉంటుంది. చర్చ జరిపిన తర్వాత ఆ ప్రకటనలు తప్పని నిరూపిస్తే.. రికార్డుల నుంచి ఆ వ్యాఖ్యలను తొలగిస్తారు. మంగళవారం ప్రధాని మోదీ లోక్‌సభలో మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.8,500 ఇస్తామని కాంగ్రెస్ తప్పుడు వాగ్దానం చేసిందని అన్నారు. ఈ అంశాన్ని ఠాకూర్ లేఖలో ప్రస్తావించారు. విజయం సాధించి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పామని, అది తప్పుడు
వాగ్దానం ఎలా అవుతుందని ప్రశ్నించారు?ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేసిన రాష్ట్రాల్లో 16 చోట్ల ఓట్ షేర్ పడిపోయిందని మోదీ అన్నారని, అయితే, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓట్ షేర్ అనూహ్యంగా పెరిగిందని, మోదీవి తప్పుడు ప్రకటనలు కాదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ఆర్మీ జవాన్లకు బుల్లెట్ ప్రూఫ్ జాకెట్లను కేంద్రం సమకూర్చలేదని ప్రధాని మోదీ అనడం ఏమాత్రం సరికాదని, అప్పట్లో బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ల కొరత ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ, అసలు జాకెట్లే లేవని చెప్పడం సమంజసం కాదన్నారు. ముంబయి దాడుల సమయంలో స్థానిక పోలీసులకు కూడా బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లు సమకూర్చామని చెప్పారు. ఇండియన్ ఆర్మీకి్గ ÷టైర్ జెట్‌లను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేదని మోదీ చెప్పడంలో ఎలాంటి వాస్తవం లేదని, యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు జాగ్వార్, మిగ్ 29, ఎస్‌యూ-30, మిరాజ్-2000 లాంటి్గ ÷టైర్ జెట్‌లతో న్యూక్లియర్ బాంబులు, అగ్ని, పృథ్వీ, అకాశ్, నాగ్, త్రిశూల్ ఆ తర్వాత బ్రహ్మోస్ లాంటి అద్భుత క్షిపణులు అందుబాటులో ఉన్నాయన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దారిద్యరేఖకు దిగువన ఉన్న 25 కోట్ల మందిని అభివృద్ధి పథంవైపు నడిపంచామన్న ఠాకూర్ వ్యాఖ్యల్లోనూ నిజం లేదన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా మోదీ పని చేస్తున్నారని పాలక పక్షం గొప్పలు చెప్పుకుంటోందని, వివిధ రాష్ట్రాల ఎన్నికల ప్రచారాలకు వెళ్లిన మోదీ.. ఏ రకమైన సెలవులు తీసుకొని వెళ్లారో సభకు చెప్పాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. ఇలా అధికార భాజపా అసత్య ప్రకటనలు రికార్డులో ఉంచుతూ.. నిజం మాట్లాడిన ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలను ఎలాంటి చర్చ లేకుండానే రికార్డుల నుంచి తొలగించడం సరికాదని ఠాకూర్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు బుధవారం రాజ్యసభలో మోదీ సమాధానమిస్తూ.. రాజ్యాంగాన్ని కాపాడడమనే అంశంపై ఎన్నికల్లో పోరాడినట్లు విపక్షం చెప్పడాన్ని తప్పుబట్టిన సంగతి తెలిసిందే.

## యువతిపై అత్యాచార ఘటనపై మహిళా కమిషన్ సీరియస్

### - దర్యాప్తు జరిపి నివేదిక ఇవ్వాలని డిజిపికి ఆదేశం

న్యూఢిల్లీ (ప్రజా మంటలు): మియాపూర్‌లో రియల్ ఎస్టేట్ కార్యాలయంలో పనిచేస్తున్న యువతిపై అత్యాచారయత్నం జాతీయ మహిళా కమిషన్ తీవ్రంగా పరిగణించింది. పారదర్శకంగా విచారణ జరిపి మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని డీజీపీ రవిగుప్తాను ఆదేశించింది. బాధితురాలికి మెరుగైన వైద్య పరీక్షలు ఉచితంగా అందించాలని లేఖలో కమిషన్ పేర్కొంది. నిందితులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రియల్ ఎస్టేట్ కంపెనీలో పని చేస్తున్న యువతిపై అదే కంపెనీ ఉద్యోగులు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెకు మత్తు మందు ఇచ్చి గ్యాంగ్ రేప్ చేశారు. జూన్ 30న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏపీలోని కడప జిల్లాకు చెందిన ఓ యువతి(25) ఉద్యోగం కోసం ఈ ఏడాది జనవరిలో హైదరాబాద్‌కు వచ్చింది. ఉప్పల్‌లో విమెన్స్ హాస్టల్‌లో ఉంటున్నది. ఉద్యోగం కోసం వెతుకుతున్న క్రమంలో మియాపూర్‌లోని జేఎస్ఆర్ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా అవకాశం వచ్చింది. దీంతో గత నెల 29న అక్కడ జాబ్ లో జాయిన్ అయింది. అదే కంపెనీలో జహీరాబాద్‌కు చెందిన సంగారెడ్డి, ఏపీలోని కర్నూల్ జిల్లాకు చెందిన జనార్దన్ పని చేస్తున్నారు. వీళ్లిద్దరూ ఆమెతో పరిచయం పెంచుకున్నారు. గత నెల 30న యాదగిరిగుట్టలో కంపెనీ మీటింగ్ ఉండగా, దానికి తీసుకెళ్తామని చెప్పారు. యువతిని 30న ఉదయం సన్ సిటీలో కలిశారు. అక్కడి నుంచి మియాపూర్‌లోని శ్రీలక్ష్మి హాస్టల్ కు తీసుకొచ్చి, అక్కడ ఫ్రెషప్ కావాలని చెప్పారు. ఆ తర్వాత అదే రోజు మధ్యాహ్నం హాస్టల్ కు వచ్చి కారులో యాదగిరిగుట్టకు తీసుకెళ్లారు. కంపెనీ మీటింగ్ ముగిసేసరికి రాత్రి 9 గంటలైంది. ఆ తర్వాత కారులో ముగ్గురూ హైదరాబాద్ కు బయలుదేరారు. అయితే మార్గ మధ్యలో రాత్రి 10:30 గంటల ప్రాంతంలో కారు బ్రేక్ డౌన్ అయినట్టు సంగారెడ్డి, జనార్దన్ నటించారు. నిర్మాణంలో ఉన్న ఓ బిల్డింగ్ వద్ద కారును నిలిపివేశారు. కారు స్టార్ట్ కావడం లేదని నమ్మించారు. తినడానికి ఏమైనా తేవాలా? అని యువతిని అడిగారు. ఆమె వద్దన్నా.. జనార్దన్ దగ్గర్లోని షాప్‌కి వెళ్లి స్వీట్స్, కూల్‌డ్రింక్ తీసుకొచ్చాడు. అప్పటికే తమ వద్ద సిద్ధంగా ఉంచుకున్న మత్తు మందును కూల్‌డ్రింక్‌లో కలిపి యువతికి ఇచ్చారు. దీంతో ఆమె నిద్రలోకి జారుకుంది. ఆ తర్వాత సంగారెడ్డి, జనార్దన్ కారులోనే యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను చిత్రహింసలకు గురిచేశారు. ఈ నెల 1న తెల్లవారుజామున 3 గంటల వరకు లైంగిక దాడికి పాల్పడ్డారు. అనంతరం బాధితురాలిని మియాపూర్ లోని హాస్టల్ వద్ద దించి వెళ్లిపోయారు. బాధితురాలు స్పృహలోకి వచ్చిన తర్వాత ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ రిజిస్టర్ చేశారు. ఆ కేసును మియాపూర్ పీఎస్ కు ట్రాన్స్ ఫర్ చేశారు.

## అసెంబ్లీ ఎన్నికలుదిల్లీ, హరియాణాల్లో ఆప్‌తో పొత్తు ఉండదు - కాంగ్రెస్

దిల్లీ( (ప్రజా మంటలు):



కాంగ్రెస్ నేతృత్వంలో ప్రతిపక్షాలు 'ఇండియా' కూటమి గా ఏర్పడి ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో సానుకూల ఫలితాలు సాధించాయి. ఇదే ఉత్సాహంతో త్వరలో జరగనున్న ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లోనూ సత్తా చాటేందుకు సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలోనే పొత్తుల విషయంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దిల్లీ, హరియాణాల్లో కాంగ్రెస్- ఆప్ లు కలిసి పోటీచేసే అవకాశం లేదని 'పీటీఐ' వార్తాసంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ), ఎన్సీపీ (ఎస్‌సీపీ)లతో, ఝార్ఖండ్‌లో జేఎంఎంతో కలిసి బరిలోకి దిగుతామని తెలిపారు."సార్వత్రిక ఎన్నికల కోసమే 'ఇండియా' కూటమి అని గతంలో చెప్పాను. అసెంబ్లీ ఎన్నికల విషయంలో ఫార్ములా అంటూ ఏదీ లేదు. స్థానిక పరిస్థితులను బట్టి ఆయా రాష్ట్రాల పీసీసీలు, కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలు పొత్తుపై నిర్ణయం తీసుకుని ముందుకెళ్తాయి. పంజాబ్‌లో మా కూటమి లేదు. లోక్‌సభ ఎన్నికల్లో హరియాణాలో ఆప్‌కు ఓ సీటు ఇచ్చాం. కానీ, అసెంబ్లీ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తామని భావించడం లేదు. దిల్లీలోనూ పొత్తు ఉండదని ఆప్ స్వయంగా చెప్పింది" అని జైరాం రమేశ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీలో కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయగా.. పంజాబ్‌లో మాత్రం వేర్వేరుగా పోటీ చేసిన విషయం తెలిసిందే.

## శాంతి నెలకొల్పేందుకు కృషి చేయాలి

### - 'వాస్తవాధీన రేఖ'ను గౌరవించాల్సిందే - చైనాకు జైశంకర్ స్పష్టం

దిల్లీ( (ప్రజా మంటలు):



వాస్తవాధీన రేఖను గౌరవించడంతోపాటు సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాల్సిందేనని భారత విదేశాంగశాఖ చైనాకు స్పష్టంచేసింది.వీటితోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపింది. కజఖిస్థాన్‌లోని అస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సులో భాగంగా చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ భేటీ అయ్యారు. భారత్-చైనా సరిహద్దులో, ముఖ్యంగా లద్దాఖ్‌తోపాటు వాస్తవాధీన రేఖ వెంబడి నెలకొన్న వివాదాల పరిష్కార మార్గాలపై ఇరువురు నేతల బృందం చర్చించింది."ఎల్ఏసీని గౌరవించడం, సరిహద్దులో శాంతిని నెలకొల్పడం ఎంతో అవసరం. పరస్పర గౌరవం, పరస్పర మనోభావాలు, పరస్పర ప్రయోజనాలు అనే మూడు అంశాలు ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను నిర్దేశిస్తాయి' అని విదేశాంగ మంత్రి జై శంకర్ 'ఎక్స్'లో పోస్టు చేశారు. వీటితోపాటు సరిహద్దులో నెలకొన్న ఇతర సమస్యలపైనా వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాల్సిన అవసరాన్ని చైనాకు నొక్కిచెప్పారు. సైనిక, దౌత్య మార్గాల్లో ఈ ప్రయత్నాలను వేగవంతం చేసేందుకు ఇరువురు మంత్రులు అంగీకరించినట్లు సమాచారం.తూర్పు లద్దాఖ్‌లో సరిహద్దు వివాదం నాలుగేళ్లుగా కొనసాగుతూనే ఉంది. 2020లో గల్వాన్ లోయలో ఇరుదేశాల సైన్యం మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం.. అప్పటినుంచి ఆ ప్రాంతంలో ఇరుదేశాలు భారీ సంఖ్యలో సైన్యాలను మోహరించాయి. అనంతరం అనేక దఫాల్లో సైనికాధికారుల స్థాయిలో చర్చలు జరిగాయి. దాంతో కొన్ని వివాదాస్పద ప్రాంతాల నుంచి తమ సైన్యాలను ఉపసంహరించుకున్నప్పటికీ వాస్తవాధీన రేఖ వెంట అనేక ప్రాంతాల్లో వివాదాలు అలాగే కొనసాగుతున్నాయి. ఇలా ఉద్రిక్త పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగడం రెండు దేశాలకు మంచిది కాదని ఎస్.జైశంకర్ పలుమార్లు ఉద్ఘాటించిన విషయం తెలిసిందే.

## ఇజ్రాయెల్‌పై బాంబుల వర్షం

### - 200 రాకెట్లతో విరుచుపడ్డ హెజ్‌బొల్లా

జెరుసలెం (ప్రజా మంటలు):
ఇజ్రాయెల్ లెబనాన్‌లోని హెజ్‌బొల్లాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. గ్రూప్ సీనియర్ కమాండర్ మహమ్మద్ నామేహ్ నజీర్‌ను ఓ వైమానిక దాడిలో ఇజ్రాయెల్ హతమార్చిన విషయం తెలిసిందే. దీనికి ప్రతీకారంగా ఆ దేశ సైనిక స్థావరాలే లక్ష్యంగా 200కు పైగా రాకెట్లు, 20కిపైగా ఆత్మాహుతి డ్రోన్లు ప్రయోగించినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. గాజాలో పోరు ప్రారంభమైన తర్వాత ఈ గ్రూపు జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇదీ ఒకటి. లెబనాన్ భూభాగం నుంచి కొన్ని రాకెట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించాయని, చాలా వాటిని కూల్చేసినట్లు టెల్‌అవీవ్ తెలిపింది.హెజ్‌బొల్లా దాడుల అనంతరం ఇజ్రాయెల్ సైన్యం కూడా దక్షిణ లెబనాన్ ప్రాంతంపై విరుచుకుపడింది. రామ్యేహ్, హూలా పట్టణాల్లోని ఆ గ్రూపు మిలిటరీ నిర్మాణాలపై పెద్ద ఎత్తున దాడులు జరిపినట్లు వెల్లడించింది. హూలాపై జరిగిన దాడిలో ఒకరు మృతి చెందినట్లు లెబనాన్ వార్తా సంస్థ తెలిపింది. ఇదిలా ఉండగా.. గతేడాది అక్టోబర్ 7న హమాస్ విధ్వంసం సృష్టించిన తర్వాత.. ఇజ్రాయెల్ పెద్దఎత్తున ప్రతి దాడులకు దిగుతోంది. హమాస్‌కు మద్దతిస్తున్న హెజ్‌బొల్లా ఉగ్రవాదులనూ లక్ష్యంగా చేసుకుంటోంది. ఈ గ్రూపునకు ఆర్థికంగా, ఆయుధపరంగానూ ఇరాన్ సాయం చేస్తోంది.



EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TEL-TEL01938. FILE NO.1349985 PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com